


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 1 సంచిక : 147 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : బాపట్ల ఆదివారం 1 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE 147 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : BAPATLA SUN 1 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur







# అంబటి ఇంటి వద్ద హై టెన్షన్..

## అద్దాలు, కారు ధ్వంసం.. టీడీపీ శ్రేణుల దాడి

- అంబటి ఇంటిని ముట్టడించిన టీడీపీ శ్రేణులు... చేతులు జోడించి క్షమాపణ చెప్పాలన్న ఎమ్మెల్యే గల్లా మాధవి
- ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యల కలకలం
- అంబటి రాంబాబు నివాసాన్ని ముట్టడించిన టీడీపీ శ్రేణులు
- చేతులు జోడించి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే గల్లా మాధవి డిమాండ్
- అంబటి ఇంటిపై రాళ్లు, కోడిగుడ్ల దాడి.. కారు ధ్వంసం
- ఆయన్ను అరెస్ట్ చేయాలంటూ మహిళా కార్యకర్తల ఆగ్రహం

**పెన్ పవర్ డెస్క్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై తీవ్ర అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేశారంటూ వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు భగ్గుమన్నాయి. అంబటి బహిరంగంగా, రెండు చేతులు జోడించి క్షమాపణ చెప్పాలని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి డిమాండ్ చేశారు. ఆమె నేతృత్వంలో వందలాది మంది టీడీపీ కార్యకర్తలు, మహిళలు గుంటూరు నవభారత్ నగర్‌లోని అంబటి నివాసాన్ని ముట్టడించారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. గల్లా మాధవి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తరలివచ్చిన టీడీపీ కార్యకర్తలు అంబటి నివాసం వద్దకు దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఆయనకు మిగతా2లో

### సీఎం చంద్రబాబుపై అంబటి రాంబాబు తీవ్ర అసభ్య వ్యాఖ్యలు

- గుంటూరు ఎస్పీకి ఫిర్యాదు చేసిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావు
- లడ్డూ నెయ్యి కల్తీ ఫ్లెక్సీపై మొదలైన వివాదం
- గోరంట్లలో అంబటిని అడ్డుకున్న టీడీపీ శ్రేణులు
- అంబటి వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గమన్న మంత్రి పార్థసారథి

### విశాఖలో చంద్రబాబు కుటుంబం రూ.5 వేల కోట్ల విలువైన భూములను లాగేసుకుంది

- అధికార దుర్వినియోగంతో ఎంపీ భరత్‌కు రుషికొండ భూములు కట్టబెట్టారన్న జగన్
- జీవీఎంసీలో వైసీపీ కార్పొరేటర్లపై దాడులు చేసి తీర్మానం నెగ్గించుకున్నారని ఆరోపణ
- చంద్రబాబు, లోకేష్ పాలనను రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చేశారని విమర్శ
- బీసీ మహిళా మేయర్‌ను తొలగించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆగ్రహం

మిగతా2లో



### గగన్‌యాన్ కోసం 8 వేలకు పైగా ప్రయోగాలు

- వ్యోమగాముల భద్రత దృష్ట్యా మానవరహిత రాకెట్ల ప్రయోగం
- మొదటి ప్రయోగం మార్చిలో చేపట్టేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడి
- రాకెట్‌లోని ప్రతి వ్యవస్థను పరిశీలిస్తున్నామన్న ఇస్రో ఛైర్మన్

తొలి మానవరహిత అంతరిక్ష ప్రయాణ మిషన్ 'గగన్‌యాన్'కు సిద్ధమవుతున్నామని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛైర్మన్ నారాయణన్ తెలిపారు. క్షేత్రస్థాయిలో నిర్వహించిన మిగతా2లో



### భారత్ పై ట్రంప్ 50 శాతం సుంకాలు...

#### అమెరికా రిటైర్డ్ అధికారి కీలక వ్యాఖ్యలు

- సొంత ప్రయోజనాలకు రాజీపడి ఏ దేశం కూడా ఇతర దేశాలతో చర్చలు జరపబోదని వ్యాఖ్య
- 50 శాతం సుంకాలు విధించడం ట్రంప్ మూర్ఖత్వపు మనస్తత్వానికి నిదర్శనమని ఆగ్రహం

### ఇ-సైకిళ్లపై భారీ రాయితీ..

#### గిన్నిస్ రికార్డుతో ఏపీ సర్కార్ కొత్త చరిత్ర



- ఏపీలో ఇ-సైకిళ్లపై రూ.10 వేల రాయితీ ప్రకటించిన ప్రభుత్వం
- 24 గంటల్లో 5,555 సైకిళ్లు పంపిణీ చేసి గిన్నిస్ రికార్డు
- కుప్పంలో 3 కిలోమీటర్లు ఇ-సైకిల్ నడిపిన సీఎం చంద్రబాబు
- రూ.35 వేల సైకిల్‌ను రూ.25 వేలకే పొందే అవకాశం
- ఇ-మోటరాడ్ సంస్థతో ఒప్పందం.. కుప్పంలోనే అసెంబ్లింగ్

మిగతా2లో

### బలూచిస్తాన్‌లో రెచ్చిపోయిన వేర్పాటువాదులు

#### 10 మంది సైనికులతో సహా 37 మంది ఉగ్రవాదులు మృతి..



**పెన్ పవర్ డెస్క్:** పాకిస్థాన్‌లోని బలూచిస్తాన్లో శనివారం వేర్పాటు వాదులు ఒక్కసారిగా రెచ్చిపోయారు. పలు జిల్లాల్లో ప్లాన్ ప్రకారం జరిపిన ఈ దాడుల్లో 10 మంది పాకిస్థాన్ భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోగా, ఎదురుకాల్పుల్లో 37 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. ఏం జరిగిందంటే...బలూచ్ లిబరేషన్ ఆర్మీ (దీూా) అనే నిషేధిత సంస్థ ఈ దాడులు జరిపింది. దీనిని 'ఆపరేషన్ హెరోఫ్' లో రెండో దశగా మిగతా2లో



### ఇంటింటికీ తిరిగి పింఛన్లు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు

- కుప్పం నియోజకవర్గంలో రెండో రోజు పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు
- బెగ్గిపల్లె గ్రామంలో ఇంటింటికీ వెళ్లి పింఛన్ల పంపిణీ
- లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు విచారణ
- పథకాల అమలు తీరుపై స్వయంగా ఆరా తీసిన ముఖ్యమంత్రి
- ముగ్గురు లబ్ధిదారులకు తన చేతుల మీదుగా పింఛన్లు అందజేత

మిగతా2లో

### కల్తీ నెయ్యి వ్యవహారంలో వైసీపీ గుట్టురట్టు... ఇవిగో ఆధారాలు

- టీటీడీ నెయ్యి కల్తీకి వైసీపీ ప్రభుత్వమే కారణమన్న పయ్యావుల
- 2022లోనే కల్తీపై సీఎఫ్‌టీఆర్ఐ నివేదిక ఇచ్చినా తొక్కిపెట్టారని ఆరోపణ
- నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు ఎన్డీడీబీ రిపోర్ట్ నిర్ధారించిందని వెల్లడి
- దోషులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టీకరణ



**పెన్ పవర్ డెస్క్:** తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిపారన్న ఆరోపణలపై ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సంచలన విషయాలు వెల్లడించారు. ఈ కల్తీ వ్యవహారానికి పునాది వేసింది గత వైసీపీ ప్రభుత్వమేనని, ఇందుకు సంబంధించిన స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని ఆయన తెలిపారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండించారు. మిగతా2లో



## ఎడిటర్ వ్యూ

### సాహితీ వటవృక్షం జువ్వాడి గౌతమరావు

ఆయన ఒక సాహితీ వటవృక్షం. స్వయంగా కవి మాత్రమే కాకుండా, ఎందరో సాహితీ వేత్తలకు ఆశ్రయ దాత. దివంగత ప్రధాని పీ.వి. నరసింహారావు, కాళోజీ నారాయణరావు, కోవెల సుప్రసన్న, సంపత్ కుమార ఆచార్య, సామల సదాశివ లాంటి సాహితీ దురంధరులతో సాన్నిహిత్యం కలిగి ఉన్నవారు. ప్రధానంగా కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణతో ఆయనకు గల అనుబంధం, విశ్వనాథను కరీంనగర్ రప్పించి, అక్కడి డిగ్రీ కళాశాల ప్రాచార్యునిగా విధులు నిర్వహించేలా చేసింది. తద్వారా ఉత్తర తెలంగాణకు చెందిన సాహితీవేత్తల సంగమానికి వేదికను ఏర్పరచి, సాహిత్య సుసంపన్నానికి కార్య క్షేత్రాన్ని సిద్ధం చేసింది. ఇలా కరీంనగర్‌లో సాహితీ సౌరభాలు గుబాలించ డానికి అహరహం శ్రమించిన సాహితీ ప్రియుడు జువ్వాడి గౌతమరావు. గౌతమ రావు సాహితీవేత్తనే కాకుండా, స్వాతంత్ర్య పోరాటంలో యోధుడు. సోషలిస్టు భావాలను జీర్ణించుకున్న వ్యక్తి. ఔరంగాబాద్ జైలు గోడలను ఛేదించుకొని వచ్చిన ధైర్యశాలి. పార్టీ పక్షాన 1977లో పోటీ చేసి ఓటమి చెందాడు. జువ్వాడి గౌతమరావు (ఫిబ్రవరి 1, 1929 – 2012) కరీంనగర్ మండలం ఇరుకుళ్ళ గ్రామంలో 1929, ఫిబ్రవరి 1 న జువ్వాడి గౌతమరావు జన్మించాడు. కరీంనగర్‌లో విద్యాభ్యాసం సాగించాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బీఏ ఎల్ఎల్‌బీ పట్టా పుచ్చుకున్నాడు. పీవీ నరసింహారావు, కోవెల సుప్రసన్నాచార్య, కోవెల సంపత్కుమారాచార్య వంటి సాహితీ మిత్రులతో ఆయనకు చాలా సాన్నిహిత్యం ఉన్నది. కరీంనగర్ సాహిత్య చైతన్య కేంద్రంగా భాసిల్లడంలో గౌతంరావు పాత్ర అసామాన్యం, అద్వితీయం. కరీంనగర్‌లో తెనుగు ఉనికిని కాపాడుతూ, అనేక కవితా గోష్ఠులలో పాల్గొంటూ నిరంతర సాహిత్య సేవ చేసిన భాషాభిమాని జువ్వాడి. ఆధునిక కాలంలో అడుగంటి పోతున్న సంప్రదాయ కవితా పరిరక్షణ కోసం పాటు పడ్డాడు. వరంగల్‌లో కాళోజీ, ఆదిలాబాదులో సామల సదాశివ మాదిరిగా కరీంనగర్‌లో జువ్వాడి గౌతంరావు సాహితీ వటవృక్షంగా వేలాది మంది సాహితీ కారులకు ఆశ్రయ మిచ్చాడు. ప్రగతి గామిగా ఉంటూనే విశ్వనాథ రామాయణ కల్పవృక్షానికి, విశ్వనాథకు భక్తుడిగా మారాడు. ప్రేమతో విశ్వనాథుని తన హృదయంలో దాచుకొన్నాడు. కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణకు జువ్వాడి అత్యంత ఆత్మీయుడు. విశ్వనాథ రచించిన రామాయణ కల్పవృక్షాన్ని శ్రావ్యమైన కంఠంతో తమదైన శైలిలో అంతరార్థాలను విశదీకరిస్తూ రసికులకు వినిపించ గలిగి, అయన మూర్తి తత్వాన్ని ఆవిష్కరించాడు. తానే రచించాడా అన్నంతగా ప్రజల్లోకి రామాయణ కల్పవృక్షాన్ని తీసుకెళ్లాడు. జువ్వాడి ప్రోద్బలంతోనే విశ్వనాథ సత్య నారాయణ కరీంనగర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పని చేశారు. విశ్వనాథ 'భక్తియోగ' అనే పద్యకావ్య సంపుటిని జువ్వాడి కోసం రాసి అంకితం ఇచ్చారు. 'కల్పవృక్షంలో కైకేయి', 'వేయి పడగలలో విశ్వనాథ జీవితం' వంటి జువ్వాడి సాహిత్య వ్యాసాలు సాహిత్యలోకంలో సంచలనాలు సృష్టించాయి. నవ్య సాహిత్యోద్యమ కాలంలో కవిసామ్రాట్ విశ్వనాథ సత్య నారాయణ కొంతకాలం పాటు "జయంతి" అనే సాహిత్య పత్రిక నడిపాడు. తర్వాత దానికి జువ్వాడి సారథ్యం వహించాడు. వివిధ పత్రికల్లో జువ్వాడి రాసిన వ్యాసాలన్నింటినీ సంకలనం చేసి తెలుగు అకాడమీ మాజీ డైరెక్టర్ వెలిచాల కొండలరావు 'సాహిత్య ధార' పేరుతో ఒక పుస్తకాన్ని ముద్రించాడు. జువ్వాడి సాహిత్య కృషికి గాని, సంపాదకత్వం వహించినప్పటి జయంతి పత్రికకు గాని రావాల్సిన కీర్తి ప్రతిష్ఠలు రాలేదు. అయినా జయంతి సంపాదకుడిగా ఆయన సంపాదకత్వం పత్రికా రంగానికే వన్నె తెచ్చింది. నాడు ఇంటర్ చివరి సంవత్సరం చదువుతున్న సి.నారాయణరెడ్డి తొలి కవిత అచ్చయింది ఆ పత్రికలోనే. జీవితమంతా సాహితీ అధ్యయనం తోను, విశ్వనాథ కల్పవృక్ష గానంతోను గడిపాడు. ఇటీవలే విశ్వనాథ ప్రత్యేక సంచికను సాహిత్యపీఠం ఆయనకు అంకితం చేసింది.

## కల్తీ నెయ్యి వ్యవహారంలో వైసీపీ గుట్టురట్టు... ఇవిగో ఆధారాలు

- మొదటి పేజి తరువాయి

2019లో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే టీటీడీ నెయ్యి సరఫరా నిబంధనలను అనర్హులకు అనుకూలంగా మార్చారని పయ్యావుల ఆరోపించారు. గతంలో సరఫరాదారులకు ఉండాల్సిన రూ.250 కోట్ల టర్నోవర్‌ను రూ.150 కోట్లకు, మూడేళ్ల అనుభవాన్ని ఏడాదికి తగ్గించి కల్తీకి తలుపులు తెరిచారని విమర్శించారు. 2022లోనే నెయ్యి నాణ్యతపై అనుమానంతో మైసూరులోని సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ పంపగా, అందులో జంతు అవశేషాలున్నట్లు నివేదిక వచ్చిందని తెలిపారు. కానీ, నాటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డి ఆ నివేదికను తొక్కిపెట్టి భక్తుల మనోభావాలతో ఆడుకున్నారని ఆయన ధ్వజమెత్తారు. ప్రస్తుత ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ దర్యాప్తులో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయని మంత్రి తెలిపారు. ఈ వ్యవహారంలో సుమారు రూ.240 కోట్ల అవినీతి జరిగినట్లు ప్రాథమికంగా తేలిందన్నారు. నాటి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న ఈ కల్తీ కథలో కీలక వ్యక్తి అని, అతడు లీటరుకు రూ.25 చొప్పున లంచం డిమాండ్ చేసినట్లు సిట్ నివేదిక స్పష్టం చేసిందని పేర్కొన్నారు. చిన్న అప్పన్న ఖాతాకు నేరుగా రూ.4 కోట్లు బదిలీ అయ్యాయని, దీని వెనుక ఉన్న పెద్ద తలలు ఎవరో తేలాల్సి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో టీటీడీ ప్రక్షాళన చేపట్టామని పయ్యావుల వివరించారు. నెయ్యి నమూనాలను నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (చీణణదీ)కు పంపగా, అందులో జంతువుల కొవ్వు కలిసినట్లు శాస్త్రీయంగా నిర్ధారణ అయ్యిందని తెలిపారు. సిట్ చార్జ్‌షీట్‌లోని 35వ పేజీలో కూడా ఈ విషయం స్పష్టంగా ఉందని చెప్పారు. ఇంత స్పష్టమైన నివేదికలు ఉండగా, వైసీపీ నేతలు తమకు క్లీన్‌చిట్ వచ్చిందంటూ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు.

"దేవుడి విషయంలో తప్పు చేసి పశ్చాత్తాపం లేకుండా సంబరాలు చేసుకుంటున్నారు. మీకు జైళ్లు, బెయిళ్లు కొత్త కాదు, వాటిపై సంబరాలు చేసుకోండి కానీ, స్వామివారి విషయంలో అబద్ధాలు ఆడకండి" అని పయ్యావుల హితవు పలికారు. తిరుమల పవిత్రతను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, ఈ వ్యవహారంలో దోషులు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన నుంచి తిరిగి వచ్చాక, ఈ అంశంపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.

# అంబటి ఇంటి వద్ద హై టెన్షన్..

వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆగ్రహంతో ఉన్న కొందరు కార్యకర్తలు అంబటి ఇంటిపై రాళ్లు రువ్వగా, మరికొందరు ఇంటి బయటన ఉన్న కారును ధ్వంసం చేశారు. టీడీపీ కార్యకర్తల దాడుల్లో ఇంటి కిటికీ అద్దాలు, పూలకుండీలు పగిలిపోయాయి. టీడీపీ మహిళా కార్యకర్తలు చీపురు కట్టలతో నిరసన తెలుపుతూ, అంబటి నివాసంపై కోడిగుడ్లు విసిరారు.ః ఈ సందర్భంగా ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ.. "ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తిని ఇంతటి అసభ్యకరంగా దూషించడం హేయమైన చర్య. అంబటి రాంబాబు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, ప్రజలందరి ముందు చేతులు జోడించి క్షమాపణ చెప్పాలి" అని డిమాండ్ చేశారు. మహిళా కార్యకర్తలు సైతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "చంద్రబాబు మాకు దైవంతో సమానం. గతంలో ఆయన కుటుంబసభ్యులను దూషించినప్పుడు సంయమనం పాటించాం. కానీ ఈసారి సహించేది లేదు. అంబటి రాంబాబును వెంటనే అరెస్ట్ చేయాలి, లేదంటే మాకు అప్పగించాలి" అంటూ వారు పోలీసులను డిమాండ్ చేశారు. ఈ ఆందోళనతో అంబటి నివాసం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## విశాఖలో చంద్రబాబు కుటుంబం రూ.5 వేల కోట్ల విలువైన భూములను లాగేసుకుంది

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుటుంబంపై వైసీపీ అధినేత జగన్ సంచలన ఆరోపణలు చేశారు. విశాఖపట్నంలో సుమారు రూ.5,000 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను అధికార దుర్వినియోగంతో కబ్జా చేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు హలో ఇండియాడ ఇది ఒక వేక్-అప్ కాల్" అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. చంద్రబాబు కుటుంబం సాగిస్తున్న భూ దోపిడీని దేశం గమనించాలని కోరారు. రుషికొండ సమీపంలో ఉన్న 54.79 ఎకరాల అత్యంత విలువైన భూమిని చంద్రబాబు తన కుటుంబ సభ్యుడైన విశాఖ ఎంపీ శ్రీభరత్‌కు అక్రమంగా కట్టబెట్టారని జగన్ ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో స్వాధీనం చేసుకుని, ఫెన్సింగ్ వేసిన ఈ భూములను ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం ఉచితంగా బహుమానంగా ఇచ్చిందని ధ్వజమెత్తారు. నారా లోకేశ్ కు ఎలాంటి అధికార పరిధి లేకపోయినా, విద్యాశాఖ ద్వారా ఒక మెమో జారీ చేయించి తన తోడల్లుడికి భూములు కేటాయించేలా చక్రం తిప్పారని జగన్ మండిపడ్డారు. ఇది చంద్రబాబు కుటుంబ కుట్రలో భాగమేనని విమర్శించారు.

ఈ భూ కేటాయింపు తీర్మానాన్ని ఆమోదింపజేయడానికి చంద్రబాబు తీవ్ర ఒత్తిళ్లు, బెదిరింపులకు పాల్పడ్డారని జగన్ పేర్కొన్నారు. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) సభ్యులను భయపెట్టి ఏకపక్షంగా ఆమోదించుకున్నారని అన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు ప్రయత్నించిన వైసీపీ కార్పొరేటర్లపై భౌతిక దాడులు చేసి, బలవంతంగా బయటకు పంపించారని, ఈ దాడుల్లో పలువురు గాయపడినా పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారని తెలిపారు. ఈ భూ దోపిడీని అమలు చేయడం కోసమే బీసీ యాదవ వర్గానికి చెందిన వైసీపీ మహిళా మేయర్‌ను తొలగించారని, కార్పొరేటర్లను కోట్లతో కొనుగోలు చేసి ప్రజాస్వామ్యాన్ని బుల్డోజ్ చేశారని ఆరోపించారు. చంద్రబాబు అధికారంలో ఉన్న ప్రతిసారీ ప్రభుత్వ ఆస్తులు మాయమవుతాయని, వారి కుటుంబ ఆస్తులు మాత్రం పెరుగుతాయని, ఇది ఒక పరిపాటిగా మారిపోయిందని జగన్ విమర్శించారు. చంద్రబాబు, లోకేశ్ తమ పాలనను ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చేశారనడంలో ఎలాంటి సందేహం లేదని ఆయన స్పష్టం చేశారు.

## సీఎం చంద్రబాబుపై అంబటి రాంబాబు తీవ్ర అసభ్య వ్యాఖ్యలు

ముఖ్యమంత్రి చంద్రబాబుపై తీవ్ర అసభ్య పదజాలంతో దూషణలకు దిగిన మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబుపై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావు శనివారం జిల్లా ఎస్పీకి అధికారికంగా ఫిర్యాదు చేశారు. అంబటిపై వెంటనే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. వివరాల్లోకి వెళితే.. గుంటూరు జిల్లా గోరంట్లలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద, తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ అయిందంటూ 'మహాపాపం' పేరుతో టీడీపీ నేతలు ఇటీవల ఒక ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీని వెంటనే తొలగించాలని, లేదంటే తామే తొలగిస్తామని అంబటి రాంబాబు హెచ్చరించారు. చెప్పినట్టుగానే శనివారం ఉదయం గోరంట్ల వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, ఆ తర్వాత ఫ్లెక్సీ వద్దకు వెళ్లేందుకు ఆయన సిద్ధమయ్యారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ శ్రేణులు భారీగా ఫ్లెక్సీ వద్దకు చేరుకున్నాయి. ఉద్రిక్తతలు పెరిగే అవకాశం ఉండటంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, ఫ్లెక్సీ వద్దకు రావద్దని అంబటికి సూచించారు. అయితే, ఆలయం నుంచి తిరుగు ప్రయాణమైన అంబటిని టీడీపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. ఆయన కారు దిగేందుకు ప్రయత్నించగా పోలీసులు నివారించారు. ఈ క్రమంలో తీవ్ర ఆగ్రహానికి లోనైన అంబటి రాంబాబు.. ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి అత్యంత దారుణమైన భాషలో దూషించారు.

పరిస్థితి చేయిదాటిపోతుండటంతో పోలీసులు అంబటిని అక్కడి నుంచి పంపించివేశారు. ఈ ఘటన అనంతరం గుంటూరులోని ఆయన నివాసం వద్ద కూడా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అంబటి వ్యాఖ్యలను 'అత్యంత దుర్మార్గం' అని మంత్రి కొల్లు రవీంద్ర, పార్థసారథి వంటి వారు తీవ్రంగా ఖండించారు. ఒక మాజీ మంత్రి అయి ఉండి, ముఖ్యమంత్రిపై ఇంతటి అనుచిత భాషను ఉపయోగించడం ఏమిటని టీడీపీ నేతలు మండిపడుతున్నారు.

## భారత్ పై ట్రంప్ 50 శాతం సుంకాలు...

భారతదేశం తన సొంత ప్రయోజనాలను కాదని, అమెరికా చెప్పే ప్రతిదానికి తలాడించదని యూఎస్ రిటైర్డ్ ఆర్మీ కల్నల్, రక్షణ రంగ నిపుణుడు డగ్లస్ మాక్‌గ్రెగర్ అన్నారు. సొంత ప్రయోజనాలకు రాజీపడి ఏ దేశం కూడా ఇతర దేశాలతో చర్చలు జరపబోదని అన్నారు. రష్యాతో వ్యాపారం చేస్తోందన్న కారణంతో భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు 50 శాతం సుంకాలు విధించడం ట్రంప్ మూర్ఖ మనస్తత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. కొంతకాలంగా అమెరికా, భారత్ మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ చర్చలపై డగ్లస్ స్పందిస్తూ, అమెరికా ఎప్పుడూ కూడా ప్రపంచ దేశాలు తమకు అనుకూలంగా ఉండాలని కోరుకుంటుందని, లేదంటే వ్యతిరేకంగా ఉన్నాయని భావిస్తుందని అన్నారు. అమెరికా చెప్పే ప్రతి అంశంతో లేదా అమెరికా చేసే ప్రతి దానితో భారత్ ఎప్పుడూ ఏకీభవించాలని చూడవద్దని అన్నారు. దశాబ్దాలుగా భారత్, రష్యా మిత్ర దేశాలుగా కొనసాగుతున్నాయని, ఇప్పుడు వాటిని కలిసి వ్యాపారం చేయవద్దంటే అవి అమెరికాను వ్యతిరేకించే అవకాశం ఉందని అన్నారు. "మీరు రష్యాతో వ్యాపారం చేస్తే కనుక మేం మీకు వ్యతిరేకం" అనేది మూర్ఖత్వమని అన్నారు. మలేసియా వంటి దేశాలు అమెరికాతో వాణిజ్య ఒప్పందం కోసం తమ ముఖ్య విధానాల విషయంలో కూడా రాజీపడాల్సి వచ్చిందని అన్నారు. ప్రపంచ దేశాలపై బెదిరింపులకు పాల్పడుతూ ఇష్టారీతిన సుంకాలు విధిస్తే అది అమెరికాకే నష్టమని అన్నారు.

## ఉప ముఖ్యమంత్రిగా సునేత్రా పవార్ ప్రమాణ స్వీకారం.. తొలి మహిళగా చరిత్ర

రాజ్యసభ ఎంపీ సునేత్రా పవార్ మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రంలో ఆ పదవి వరించిన తొలి మహిళగా ఆమె చరిత్ర సృష్టించారు. ముంబైలోని లోక్‌భవన్‌లో, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే సమక్షంలో గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ఆమెతో ప్రమాణం చేయించారు.

సునేత్రా పవార్ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం లోక్ భవన్‌లో 'అజిత్ దాదా అమర్ రహే' అంటూ నినాదాలు ప్రతిధ్వనించాయి. సునేత్రా పవార్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. అజిత్ పవార్ దార్శనికతను సునేత్రా నెరవేరుస్తారని ఆయన ఆకాంక్షించారు. "మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన, ఈ బాధ్యతను చేపట్టిన మొదటి మహిళ సునేత్రా పవార్ జీకి శుభాకాంక్షలు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఆమె అవిశ్రాంతంగా పనిచేస్తారని మరియు దివంగత అజిత్‌దాదా పవార్ దార్శనికతను నెరవేరుస్తారని నేను విశ్వసిస్తున్నాను" అని ప్రధాని మోదీ 'ఎక్స్'లో చేసిన పోస్టులో పేర్కొన్నారు.

కాగా, ఇటీవల బారామతిలో జరిగిన విమాన ప్రమాదంలో ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ దుర్మరణం చెందారు. దీనితో ఆ పార్టీ శాసనసభా పక్ష నేతగా ఆయన భార్య సునేత్రా పవార్‌ను ఎన్సీపీ వర్గాలు ఎన్నుకున్నాయి. దీంతో ఆమె ఈ రోజు ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

## ఇంటింటికీ తిరిగి పింఛన్లు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు

ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత నియోజకవర్గం కుప్పంలో రెండో రోజు పర్యటనలో భాగంగా ప్రజలతో మమేకమయ్యారు. శనివారం ఆయన బెగ్గిపల్లె గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే స్వయంగా వెళ్లి, వారిని ఆప్యాయంగా పలకరించారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. వారి యోగక్షేమాలను విచారించి, ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ముగ్గురు లబ్ధిదారులకు తన చేతుల మీదుగా పింఛన్లు అందించారు.

మునెమ్మ అనే వృద్ధురాలికి వృద్ధాప్య పింఛను, చిన్నతాయమ్మ అనే మహిళకు వితంతు పింఛను, వెంకటరామప్పకు వృద్ధాప్య పింఛను అందజేసి వారికి భరోసా కల్పించారు. ముఖ్యమంత్రే నేరుగా తమ ఇంటికి వచ్చి పింఛను అందించడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల అమలును క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడంలో భాగంగా సీఎం ఈ కార్యక్రమం చేపట్టారు.

## బలూచిస్తాన్‌లో రెచ్చిపోయిన వేర్పాటువాదులు

- మొదటి పేజి తరువాయి

చెప్పుకుంటున్నారు. ఉగ్రవాదులు ఒకే సమయంలో వేర్వేరు నగరాల్లో ఉన్న సైనిక శిబిరాలు, ప్రభుత్వ కార్యాలయాలపై దాడులు చేశారు.

సోషల్ మీడియాలో వచ్చిన వీడియోల ప్రకారం.. ఉగ్రవాదులు జనావాసాల్లోకి చొరబడి వాహనాలకు నిప్పంటించారు. రైఫిళ్లు పట్టుకుని రోడ్ల మీద తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. క్వెట్టా, గ్వాదర్, నుష్కి వంటి నగరాల్లో కాల్పులు, పేలుళ్లు జరిపారు.

దింతో ప్రాంతీయ రాజధాని అయిన క్వెట్టాలో పరిస్థితి చాలా దారుణంగా మారింది. బాంబు పేలుళ్లు, కాల్పులు ఆగకపోవడంతో అధికారులు ఆసుపత్రుల్లో ఎమర్జెన్సీ ప్రకటించారు. సరియాబ్ రోడ్డులో ఓ పోలీసు వాహనంపై దాడి చేసి ఇద్దరు అధికారులను చంపడమే కాకుండా, వాహనాన్ని తగలబెట్టారు. సైన్యం, ఇంటెలిజెన్స్ ఆఫీసులపై ఆత్మాహుతి దాడులు చేశామని, కొన్ని చోట్ల సైనిక శిబిరాల్లోకి కూడా చొరబడ్డామని దీూా ప్రకటించుకుంది. పాకిస్థాన్ అంతర్గత వ్యవహారాల మంత్రి మొహ్సిన్ నఖ్వీ ఈ ఘటనలను ధృవీకరించారు. ఉగ్రవాదుల ఏరివేత కొనసాగుతోందని, ఇప్పటికే 37 మందిని మట్టుబెట్టామని తెలిపారు. శాంతి భద్రతలను కాపాడేందుకు భద్రతా దళాలు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాయని ప్రభుత్వం పేర్కొంది.

## ఇ-సైకిళ్లపై భారీ రాయితీ..

### గిన్నిస్ రికార్డుతో ఏపీ సర్కార్ కొత్త చరిత్ర

ఏపీలో పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజలకు పర్యావరణ హిత ఇ-సైకిళ్లను భారీ రాయితీపై అందిస్తోంది. ఈ క్రమంలో చిత్తూరు జిల్లా కుప్పంలో 24 గంటల వ్యవధిలో 5,555 ఇ-సైకిళ్లను పంపిణీ చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. పర్యావరణ హితమైన కుప్పం నియోజకవర్గాన్ని తీర్చిదిద్దడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రూ.10 వేల సబ్సిడీ.. రూ.25 వేలకే సైకిల్ ఇ-మోటరాడ్స్ అనే సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ప్రకారం, రూ.35,000 విలువైన ఒక్కో ఇ-సైకిల్‌పై ప్రభుత్వం రూ.10,000 రాయితీ కల్పిస్తోంది. దీంతో ప్రజలు కేవలం రూ.25,000 చెల్లించి ఈ సైకిల్‌ను సొంతం చేసుకోవచ్చు. ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే ఈ సైకిల్ 40 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుందని అధికారులు తెలిపారు. విశేషమేమిటంటే ఈ సైకిళ్లను కుప్పంలోనే ఇ-మోటరాడ్ సంస్థ అసెంబుల్ చేస్తోంది. సీఎం చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఈ సైకిళ్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా తూంసీలోని ప్రజావేదిక వద్దకు ఆయన దాదాపు 3 కిలోమీటర్ల దూరం ఇ-సైకిల్‌పై ర్యాలీగా చేరుకున్నారు. అనంతరం గిన్నిస్ రికార్డు సాధించినందుకు గాను చిత్తూరు జిల్లా కలెక్టర్‌కు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ధృవీకరణ పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, కుప్పం ఒక కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టిందని అన్నారు. "ఎన్నికల్లో సైకిల్‌కు ఓటేశారు, అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించాం" అని పేర్కొన్నారు. ఇ-సైకిళ్లకు పైసా ఖర్చు లేకుండా ఇంట్లోనే ఛార్జింగ్ చేసుకోవచ్చని, రాబోయే రోజుల్లో మరిన్ని ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు.

## గగన్‌యాన్ కోసం 8 వేలకు పైగా ప్రయోగాలు

- మొదటి పేజి తరువాయి

8 వేలకు పైగా ప్రయోగాలు సఫలమయ్యాయని తెలిపారు. వ్యోమగాముల భద్రత దృష్ట్యా మూడు మానవ రహిత రాకెట్‌లను ప్రయోగిస్తున్నట్లు తెలిపారు. మొదటి ప్రయోగం మార్చిలో చేపట్టేందుకు శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారని వెల్లడించారు. రాకెట్‌లోని ప్రతి వ్యవస్థను పరిశీలిస్తున్నామని, గగన్‌యాన్ మిషన్ విజయవంతం చేయడమే అంతిమ లక్ష్యమని పేర్కొన్నారు. రెండో మానవరహిత రాకెట్ ప్రయోగం ఈ ఏడాది చివరలో ఉంటుందని తెలిపారు. భారత వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే లక్ష్యంతో ఇస్రో ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్ చేపట్టగా, ఈ ప్రాజెక్టు తుది దశకు చేరిందని అన్నారు. మానవ సహిత స్పేస్ మిషన్‌లో భాగంగా మార్చిలో వ్యోమమిత్ర రోబోను అంతరిక్షంలోకి పంపనున్నారు. కాగా, 2027లో చేపట్టనున్న గగన్‌యాన్ మిషన్ కోసం వాయుసేనకు చెందిన గ్రూప్ కెప్టెన్లు ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, అజిత్ కృష్ణన్, వింగ్ కమాండర్ శుభాంశు శుక్లా ఎంపికైన విషయం తెలిసిందే.

## ఏప్రిల్ 30 నాటికి అయోధ్య రామాలయం అన్ని పనులు పూర్తి

- మొదటి పేజి తరువాయి

అవి పూర్తవుతాయని తెలిపారు. రూ.1,900 కోట్లకు గాను ఇప్పటి వరకు రూ.1,600 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. ఏప్రిల్ 30 నాటికి పేపర్ వర్క్, బిల్లు చెల్లింపులు కూడా పూర్తవుతాయని అన్నారు. ఆ తర్వాత ఆలయం శ్రీరామ జన్మభూమి ఆలయ ట్రస్ట్ పరిధిలోకి వస్తుందని వెల్లడించారు.

పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా

## ఎన్ ఎం ఎన్ ఎఫ్ పథకంలో మట్టి నమూనాల సేకరణకు శ్రీకారం..

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 31 : ఎడ్లపాడు: నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫామింగ్ పథకంలో భాగంగా పల్నాడు జిల్లాలోని అన్ని మండలాల్లో మట్టి నమూనాల సేకరణ ప్రారంభమైంది. జిల్లా వ్యవసాయ అధికారి ఎం. జగ్గారావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి,ఎడ్లపాడు మండలం చంగిస్‌ఖాన్‌పేట గ్రామానికి చెందిన రైతు ఫరూక్ పొలంలో నమూనాల సేకరణ విధానాన్ని పర్యవేక్షించారు.జిల్లాలో 20 వేల రైతుల పొలాల నుంచి మట్టి నమూనాలు సేకరించనున్నామని జగ్గారావుతెలిపారు. ఎడ్లపాడు మండలంలో 358 నమూనాలు తీసుకుంటామని, ప్రకృతి వ్యవసాయం కోసం గుర్తించిన పొలాల నుంచే ఇవి సేకరిస్తామని స్పష్టం చేశారు. గ్రామ వ్యవసాయ సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సమన్వయంతో ఈ పని చేయాలని సూచించారు.జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ అమల కుమారి మాట్లాడుతూ, భూసార పరీక్ష ద్వారా భూమి ఆరోగ్యం, కార్బన్ శాతం మార్పులు తెలుస్తాయని, ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పరీక్ష చేయించుకోవాలని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ. హరి ప్రసాద్, గ్రామ వ్యవసాయ సహాయకులు జ్యోష్ణ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# కోటప్పకొండ తిరుణాళ్లకు ముమ్మర ఏర్పాట్లు

### ఆర్టీసీ బస్టాండ్‌లో మెగా సానిటేషన్ డ్రైవ్-చీపురుచేత పట్టి రోడ్ లు ఉడిచిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు





నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి
జనవరి 31: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ శైవ క్షేత్రమైన కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి వారి వార్షిక తిరుణాళ్ల మహోత్సవ ఏర్పాట్లు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కోటప్పకొండకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తులు తరలిరానున్నారని అంచనా వేస్తుండటంతో, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపడుతున్నారు.ఈ క్రమంలో నరసరావుపేట పట్టణంలోని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) బస్టాండ్ ప్రాంగణంలో శనివారం మెగా సానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని, చీపురు చేతబట్టి స్వయంగా బస్టాండ్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ప్రజాప్రతినిధి స్వయంగా పారిశుధ్య కార్యక్రమంలో పాల్గొనడం ప్రయాణికుల్లో, స్థానికుల్లో విశేష స్పందనను రేపింది. కోటప్పకొండ తిరుణాళ్ల సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్‌కు భక్తులు, ప్రయాణికులు భారీ సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో, బస్టాండ్‌లో చేపడుతున్న పారిశుధ్య పనులు, తాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు, బస్సుల రాకపోకల నిర్వహణ తదితర ఏర్పాట్లపై ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని సూచించారు.అలాగే పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రత చర్యలు చేపట్టాలని, బస్టాండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కోటప్పకొండ తిరుణాళ్లను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఆర్టీసీ అధికారులు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో జరిగినది మహా ద్రోహం
# లడ్డు పేరుతో భక్తుల విశ్వాసాలపై వైసీపీ దాడి

### -కల్తీ నెయ్యి కాదు.. పామ్ ఆయిల్ కెమికల్స్‌తో ప్రసాదం
### -68 లక్షల కిలోల కల్తీ నెయ్యి 20 కోట్ల లడ్డూలు తయారీ రూ. 250 కోట్ల దోపిడీ -ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సంచలన ఆరోపణలు
### -నరసరావుపేటలో గోదా పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ శుద్ధి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు







నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి
జనవరి 31: నరసరావుపేట పట్టణంలోని కోటప్పకొండ రోడ్డులో గల గోదా పద్మావతి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ శుద్ధి కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అత్యంత పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో (టీటీడీ) లడ్డు ప్రసాదం తయారీలో జరిగిన కల్తీ వ్యవహారం కేవలం అక్రమం కాదని, అది భక్తుల విశ్వాసాలపై జరిగిన ఘోరమైన దాడి అని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు తీవ్రంగా మండిపడ్డారు. ఈ మహా కుంభకోణం నిజమేనని, సుప్రీంకోర్టు నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) చేసిన విచారణలో స్పష్టంగా తేలిందని ఆయన తెలిపారు. తిరుపతి లడ్డు తయారీలో వాడింది నెయ్యే కాదని, పాలు లేకుండా కేవలం పామ్ ఆయిల్‌కు రసాయనాలు కలిపిన ద్రవాన్ని ప్రసాదంగా మార్చి కోట్లాది మంది భక్తులకు పంపిణీ చేసిన దుర్మార్గం వెలుగులోకి వచ్చిందని అరవింద బాబు ఆరోపించారు. ఇది కేవలం ఆహార కల్తీ కాదుడ ఇది దేవుడి పేరుతో జరిగిన అత్యంత నీచమైన రాజకీయ దోపిడీ అని విమర్శించారు.68 లక్షల కిలోల కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారు చేశారుసిట్ దర్యాప్తు ప్రకారం సుమారు 68 లక్షల కిలోల కల్తీ నెయ్యిని వినియోగించి ఏకంగా 20 కోట్ల లడ్డు ప్రసాదాలను తయారు చేసి భక్తులకు పంపిణీ చేశారని ఆయన పేర్కొన్నారు. తిరుమల లడ్డు పవిత్రతను తుంగలో తొక్కుతూ, భక్తుల ఆరోగ్యంతో చెలగాటమాడిన ఈ చర్య క్షమించరాని నేరమని అయన స్పష్టం చేశారు.

**రూ.250 కోట్ల దోపిడీ వైసీపీ పెద్దల జేబుల్లోనే సొమ్ము**

ఈ మొత్తం కల్తీ నెయ్యి కుంభకోణం వెనుక భారీ ఆర్థిక అక్రమాలు దాగి ఉన్నాయని ఎమ్మెల్యే ఆరోపించారు. సుమారు రూ.250 కోట్ల ప్రజాధనం వైసీపీకి చెందిన పెద్దల ఖాతాల్లోకి వెళ్లి వారి జేబుల్లో పడిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. దేవుడి ప్రసాదం పేరుతో కోట్ల రూపాయలు దోచుకోవడం చరిత్రలో ఎప్పుడూ చూడలేదని మండిపడ్డారు. భక్తుల విశ్వాసాలపై రాజకీయ పెత్తనం తిరుమల లాంటి పవిత్ర క్షేత్రాన్ని కూడా రాజకీయ లాభాలకు వాడుకోవడం వైసీపీ పాలనకు నిదర్శనమని అరవింద బాబు ఘాటుగా విమర్శించారు. దేవుడిని కూడా వదలని దోపిడీ పాలన అని, భక్తుల భావోద్వేగాలను, ఆధ్యాత్మిక విశ్వాసాలను తాకట్టు పెట్టి రాజకీయ నాయకులు సంపదలు కూడబెట్టారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**దోషులపై కఠిన చర్యలు తప్పనిసరి**

ఈ మహా కుంభకోణంలో పాల్గొన్న వారిని ఎవరినీ వదలకూడదని, ఎంత పెద్ద రాజకీయ నాయకులైనా సరే చట్టం ముందు నిలబెట్టాల్సిందేనని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు డిమాండ్ చేశారు. తిరుమల పవిత్రతను తిరిగి కాపాడాలంటే ఈ కేసులో పూర్తి స్థాయి న్యాయం జరగాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కపిలవాయి విజయ్ కుమార్, నరసరావుపేట మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయ గుప్తా, మన్నాన్ షరీఫ్, వాసిరెడ్డి రవీంద్ర, డాక్టర్ రాంప్రసాద్, చింతిరాల బాలు, గిద్దల వెంకటేశ్వర్లు, అత్తులూరి సుబ్బు, పొత్తూరు శివప్రసాద్, లావు రవి జె.వి.ఆర్, రామాంజనేయరెడ్డి, విశ్వామిత్ర వెంకీ, అట్లూరు కోటేశ్వరరావు, కనుమూరి లక్ష్మి, పాలడుగు రత్న కుమారి, మొగలిపువ్వు నాగలక్ష్మి, శారద, గుంటుపల్లి చందు, తదితరులు పాల్గొన్నారు



## నిర్దేశిత నిబంధనలు ప్రకారమే నిర్మాణాలు జరగాలి...
## -కమిషనర్ కె.మయూర్ అశోక్



బపెన్ పవర్, గుంటూరు, జనవరి, 31.
ఆర్టీసి కాలనీలో డెవలప్మెంట్ పర్మిషన్ మేనేజ్మెంట్ సిస్టం (డిపిఎంఎస్)లో దరఖాస్తుదారు భవన నిర్మాణాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించి, తదుపరి చర్యలపై పట్టణ ప్రణాళిక అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో డిపిఎంఎస్ ద్వారా అందే 500 స్క్వేర్ మీటర్ల పైబడిన భవనాలతో పాటు, ర్యాండమ్ గా ఇతర దరఖాస్తులను కూడా ఆకస్మిక తనిఖీలు చేస్తామని తెలిపారు. నిర్దేశిత ప్రభుత్వ అనుమతులను నిర్మాణ దశలోనే పాటించేలా పట్టణ ప్రణాళిక అధికారులు పర్యవేక్షణ చేయాలని, కేవలం నోటీసులు ఇవ్వడం కాకుండా నిబంధనలు పాటించని వాటిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏ ఒక్క దరఖాస్తు డీమ్డ్ అప్రూవ్ కావడానికి వీలు లేదని, నిర్దేశిత 15 పని దినాల్లో పరిశీలించి, ఏమైనా షార్ట్ ఫాల్స్ ఉంటే నోటీసులు ఇచ్చి సరి చేసుకునేలా చూడాలన్నారు. అలాగే ఫీజుల చెల్లింపు, ఓపెన్ స్పేస్, సెట్ బ్యాక్ లు, గ్రీనరీకి తగిన స్థలం కేటాయింపులను ప్లాన్ ప్రకారం ఉండేలా పర్యవేక్షణ చేయాల్సిన భాధ్యత సంబందిత ప్లానింగ్ కార్యదర్శి, టిపిఎస్ లదేనన్నారు. ఎల్ఆర్ఎస్ గడువును ప్రభుత్వం పొడిగించినందున ఎల్టీపీలకు, బిల్డర్ లకు అవగాహన కల్గించాలని సిటి ప్లానర్ ని ఆదేశించారు. గడువు అనంతరం ఆయా వెంచర్లపై తీసుకునే చర్యలను కూడా వివరించాలన్నారు. పర్యటనలో సిపి రాంబాబు, ఏసిపి రెహ్మాన్, ప్రజారోగ్య, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత....

పెన్ పవర్, గుంటూరు, జనవరి, 31.
ప్రతీ ఏటా 1.60 లక్షల మంది ఇవాళ ఆక్సిడెంట్స్ జరిగి చనిపోతున్నారు. ఇంతమంది ప్రజలు ఆర్మీలో గానీ, వ్యాధులు వచ్చి గానీ చనిపోవట్లేదు.ఇలా చనిపోయేవారిలో సగం మంది పైగా యువతే ఉండటం గమనార్హం.ప్రతీ వ్యక్తికి 20 నుంచి 25 ఏళ్ల వయసు మెదడు పరిపక్వత చెందుతుంది. అప్పటివరకు మన పక్క వాళ్ళు ఏమనుకుంటున్నారనే తప్ప, మన తల్లిదండ్రులు, అయిన వాళ్ళు ఏమనుకుంటున్నారు అనే ఆలోచన రాదు.
హెల్మెట్ పెట్టుకోకపోవడం, సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం, ర్యాష్ డ్రైవింగ్ వంటి అనేక కారణాలు వల్ల ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి.డెత్ ఛాన్స్ అనేది హెల్మెట్ పెట్టుకుంటే 50% ప్రమాదం తగ్గిపోతుంది.హెల్మెట్ పెట్టుకున్నంత మాత్రాన చుట్టూ రాలిపోదు. అది కేవలం అపోహ మాత్రమే. జెనెటిక్ ప్రాబ్లమ్స్, హార్మోన్ల ప్రభావం, స్ట్రెస్ వల్ల మాత్రమే జుట్టు ఎక్కువగా రాలిపోతుంది.
ఎంతోమంది రేసర్లు నిత్యం హెల్మెట్ పెట్టుకుంటున్నా ఈ ఒక్కరికీ జుట్టు రాలడంలేదని అందరూ గుర్తించాలి.
డ్రంక్ అండ్ డ్రైవ్ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. మీరు తీసుకునే మద్యం అతి తక్కువ మోతాదులోనే అయినప్పటికీ, ఆ ప్రభావం మీ మెదడుపై ఎక్కువగా పనిచేస్తుంది.
ఇలా జరిగే యాక్సిడెంట్లలో వెన్నుపూసలు, కాలి, చేతి ఎముకలు తదితర ప్రమాదాలు జరిగి జీవితాంతం మంచం పాలు అయితే, ఆ ప్రభావం మీ పైనే మాత్రమే కాదు యావత్ కుటుంబ భవిష్యత్తుపైనే ప్రభావం చూపుతోందని మర్చిపోవద్దు.
వ్యాసరచన పోటీలలో జిల్లాస్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అలాగే పలు పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు కూడా కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ , ఎమ్మెల్యేలు గల మాధవి , బి. రామాంజనేయులు తదితర అధికారులు బహుమతులను అందజేశారు




01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి



# సూర్యుడు ఉదయించక ముందే నరసరావుపేటలో పెన్షన్ల పంపిణీ ప్రారంభం

**నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

**పట్టణంలోని పలు వార్డుల్లో పెన్షన్లు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి

జనవరి 31: నరసరావుపేట పట్టణంలోని పలు వార్డుల్లో శనివారం ఉదయం ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, డి ఆర్ డి ఎ ప్రాజెక్టు డైరెక్టర్ ఝాన్సీ రాణి, పాల్గొని లబ్ధిదారులకు నేరుగా పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూడసూర్యుడు ఉదయించక ముందే పెన్షన్ పంపిణీ ప్రక్రియ ప్రారంభం కావడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. సచివాలయ వ్యవస్థలోని ఉద్యోగుల సమిష్టి కృషితో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రతి నెలా పథకం అమలు చేస్తోందని అయన తెలిపారు.గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో వాలంటీర్ల ద్వారా పెన్షన్ల పంపిణీ జరిగేదని, అయితే ప్రస్తుతం సచివాలయ ఉద్యోగుల ద్వారానే ప్రతి నెల మొదటి రోజునే నూరు శాతం పెన్షన్లను పంపిణీ చేస్తున్నామని స్పష్టం చేశారు. దీనివల్ల పారదర్శకతతో పాటు లబ్ధిదారులకు సకాలంలో సహాయం అందుతోందని అయన తెలిపారు.

ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఆర్థిక భద్రత పొందుతున్నారని, పేదల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి రవి, మన్నాన్ షరీఫ్, మాబు, రావెళ్ళ పెద్ద నాగేశ్వరావు, గుత్త అంకమ్మ చౌదరి, నాగూర్, పొత్తూరి శివ ప్రసాద్, లావు రవి, కనుమూరి లక్ష్మి,, వెలుగు ఎ పి ఎమ్ భరత్, తదితరులు పాల్గొన్నారు

# బాపట్ల తాసిల్దార్ షలీమాకు బీసీ సంఘ నాయకులు ఘన సన్మానం



పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 31:
విధి నిర్వహణలో ఉత్తమ తహసిల్దార్ గా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ చేతులపైగా ప్రశంస పత్రం అందుకున్న బీసీ మహిళ కావడం బీసీలందరికి గర్వంగా ఉందని బిసి సంఘ నాయకులు తెలిపారు

# అక్రమ మద్యం స్వాధీనం: ఒకరి అరెస్ట్





చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 31 :
చిలకలూరిపేట : బాపట్ల జిల్లా యద్దనపూడి మండలం గన్నవరం గ్రామానికి చెందిన యలమంచి మురళి అనే వ్యక్తి అక్రమంగా మద్యం తరలిస్తూ పోలీసులకు చిక్కాడు. చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పసుమర్రు వాగు వద్ద నిందితుడు 180 మి.లీ. పరిమాణం గల 40 మద్యం సీసాలను కలిగి ఉండగా, పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు.చిలకలూరిపేట రూరల్ .ఎస్.ఐ కె. లేఖ ప్రియాంక తన సిబ్బందితో కలిసి ఈ తనిఖీలు నిర్వహించారు. నిందితుడి వద్ద నుంచి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు, అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

# అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ అంబటి రాంబాబుపై కేసు నమోదు చేయాలి

**- కారంపూడి పోలీస్ స్టేషన్లో కూటమి నాయకులు ఫిర్యాదు**

పెన్ పవర్ కారంపూడి వెంకటేష్ పెనుగొండ్ల జనవరి :-- 31
పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని కారంపూడి పోలీస్ స్టేషన్లో గుంటూరులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అసభ్యకర పదజాలాలతో మాట్లాడిన అంబటి రాంబాబు పై కేసు నమోదు చేయాలని కారంపూడి పోలీస్ స్టేషన్లో కూటమి నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును కారంపూడి ఎస్సై వాసు కు అందజేసిన కూటమి నాయకులు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పంగులూరు అంజయ్య జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త బుసా రామాంజనేయులు సొసైటీ చైర్మన్ నాగవరపు రామకృష్ణ కారంపూడి సర్పంచ్ సరస్వతి బాలు నాయక్ టిడిపి టౌన్ ప్రెసిడెంట్ బొమ్మిన శేషగిరిరావు జనసేన పార్టీ మండల అధ్యక్షులు కేసనపల్లి కృష్ణబాబు టిడిపి సీనియర్ నాయకులు ఉన్నం లక్ష్మీనారాయణ, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ , ఎస్పిఆర్ కృష్ణ, భవిరిశెట్టి పూర్ణచంద్రరావు,టీ హెచ్, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల అమలే చంద్రబాబు లక్ష్యం:

**-ఎమ్మెల్యే ఆనందబాబు.**

భట్టిప్రోలు, పెన్ పవర్ జనవరి, 31:
రాష్ట్రంలోని పేద ప్రజలకు సంక్షేమ పథకాలను వారి ఇంటి ముంగిటే అందించటం కూటమి ప్రభుత్వ లక్ష్యమని వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు,మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు అన్నారు. భట్టిప్రోలు మండలం పల్లెకోన గ్రామంలో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సభకు ఎంపీడీవో ఎస్ వెంకటరమణ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ పేదలు, వృద్ధులు, వికలాంగులు, సమాజంలోని అన్ని బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడుకి అందించి, ప్రభుత్వం పూర్తి బాధ్యతతో కట్టుదిట్టంగా పనిచేస్తోందని తెలిపారు.సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా లబ్ధిదారుల చేతికి అందించే విధానమే ఈ ప్రభుత్వ బలమన్నారు.
పేదల జీవితాల్లో భరోసా కల్పించడమే లక్ష్యంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమాన్ని మరింత పటిష్టంగా అమలు చేస్తున్నామని,ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ తమ పార్టీ,తమ ప్రభుత్వం తోడుగా ఉంటుందని స్పష్టం చేశారు. సభలో ముగ్గురు సభ్యులకు మూడు లక్షల ముద్ర లోన్ మంజూరు పత్రాలు అందజేశారు.పరుచూరి శ్రీనివాసరావు ఫ్యాన్సీ షాపుకు వై శ్రీనివాసరావు కిరాణా షాప్ కు ఆలమూడి నాగేశ్వరరావు టెంట్ హౌస్ కు సాంక్షన్ పత్రాలను ఎమ్మెల్యే అందించారు. డ్వాక్రా మహిళలకు రెండు గ్రూపులు కలిపి 38 లక్షలు జలజీవన్ మిషన్ ద్వారా పైప్ లైన్ ను మంజూరు చేశారు. భట్టిప్రోలు రేపల్లె రాహదారి మార్గంలో ఉన్న పల్లెకోన మురుగు కాలువపై నూతన వంతెన నిర్మాణం కొరకు రూ 5 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే సభలో ప్రకటించారు. అనంతరం పంచాయతీ పరిధిలో చెత్త తొలగింపు కార్యక్రమానికి నూతన రిక్షాలను ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణకుమారి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూ నుగుంట్ల సాయిబాబా,పల్లికోన మాజీ సర్పంచ్ రాయన ప్రసాదరావు, రావూరి ప్రసాద్, వేజెండ్ల శివరామ ప్రసాద్,మాజీ ఎంపీపీ వేజెండ్ల సతీష్,వి శేషుబాబు,వేములపల్లి జగన్నాథరావు,డొక్కు శ్రీనివాసరావులు, ఆదిన బసవ పున్నయ్య, మండవ రామకోటేశ్వరరావు, మద్ద చిన్న నాంచారయ్య, పురమ నాగరాజు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు



# ఆంబోతు అంబటి రాంబాబు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు ఖబర్దార్... రాచకొండ లక్ష్మయ్య..

పెన్ పవర్, గుంటూరు, జనవరి, 31.
అవాతాతలకు పింఛన్లు ఇచ్చే కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమంలో 51 వ డివిజన్ కార్పొరేటర్ ముప్పవరపు భారతి 51 డివిజన్ ప్రెసిడెంట్ బొంతల సాయి జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య పాల్గొని పింఛన్లు ఇచ్చే కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. 51 డివిజన్లో ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ
మాజీ మంత్రి అంబటి రాంబాబు కడుపుకి అన్నం తింటున్నావా ? గడ్డి తింటున్నావా? మీ సంస్కారం ఎక్కడ పాతరేశారు?రాజకీయాల్లో విమర్శలు ఉండాలి కానీ వయసుకి పదవికి గౌరవం ఇవ్వలేని స్థాయికి దిగజారిపోవ డమేనా నువ్వు నేర్చుకున్న రాజకీయం?40 ఏళ్ళ రాజకీయ అనుభవం ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని ఆయన తల్లిని ఉద్దేశించి మీరు చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయి, మాజీమంత్రి అంబటి రాంబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలి రాజకీయంగా విమర్శించే దమ్ము లేక కన్నతల్లిని లాగడం ఆనాగరికతకు పరాకాష్ట
ముఖ్యమంత్రి పట్టుకునిలిలి కారంతో నోటికొచ్చినట్టు దూషించడమే మీ పార్టీ సంస్కృతిగా మారిపోయిందా? అంబటి రాంబాబు సంస్కారం హీనులు బుద్ధి జ్ఞానం లేని పశువుల్లాగా పరుస్తున్నా డు అధికారంలో ఉన్నప్పుడు అదే విధంగా మాట్లాడారు అధికారం లేనప్పుడు అదే విధంగా మాట్లాడుతున్నారు సిగ్గు శరం మానం ఉంటే ఈ రకంగా మాట్లాడరు,
మీ వయస్సు ఎంత మీరు మాట్లాడే భాష ఏంటి ? అసలు మీరు ప్రజా ప్రతినిధిగా పని చేసారంటే జనం ఆశ్చర్యపోతున్నారు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని పట్టుకొని నువ్వు మాట్లాడాల్సిన మాటలేనా? దుర్మార్గుడా గతంలో బోసిడికే అంటే మా ముఖ్యమంత్రి అనే మాత్రపోల అని రాష్ట్ర కార్యాలయాన్ని ధ్వంసం చేశారు కానీ తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ పార్టీ కాబట్టి ఇప్పటివరకు ఆగాచాలు చేయకుండా పద్ధతి ప్రకారం నడుచుకుంటుంది,



రాజకీయం అంటే కేవలం బూతులు మాట్లాడటం ఎదుటివారి కుటుంబాలను రోడ్డు పైకి లాగడమేనా మాజీ మంత్రి హోదాలో ఉండి ఇలాంటి నీచమైన వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు ప్రజలు అంతా గమనిస్తున్నారు త్వరలోనే మీకు తగ్గిన బుద్ధి చెబుతారు జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య హెచ్చరించారు కార్యక్రమంలో పాల్గొన్న బూత కన్వీనర్లు నాయకులు సచివాలయం సిబ్బంది అందరూ పాల్గొని కార్యక్రమాలు విజయవంతం చేశారు

# నిజాన్ని నిర్భయంగా వ్రాయగలిగే జర్నలిస్టులారా మేల్కొనండి:

**అక్రిడేషన్ల నిలుపుదలతో మీడియా వ్యవస్థను తప్పుదోవ పట్టిస్తున్న జర్నలిస్టుల యూనియన్లు:**

**ఇది ఇలా కొనసాగితే ప్రజాస్వామ్య వ్యవస్థకు తూట్లు ఖాయం: -చిన్న మీడియా, పెద్ద మీడియాని, వర్గీకరణకు తెర:**

**నిజానికి సంకెళ్లు వేసి, అవినీతికి నిర్భయంగా కార్పెట్ పరుస్తున్న మీడియా వ్యవస్థలు:**

**అస్థిరం కాబోతున్న మీడియా వ్యవస్థను కాపాడవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్న బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్**

పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 31:
భారత రాజ్యాంగం భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభముగా జర్నలిజాన్ని నిలబెడితే, నేటి ప్రభుత్వాలు కుట్రపన్ని మీడియా వ్యవస్థను నిర్వీర్యం చేసి కార్పొరేట్ వ్యవస్థకు కార్పెట్ పరుస్తున్న నల్లటి జీవోలను రూపుమాపేల నడుం బిగించాలని బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ పిలుపునిచ్చింది.శనివారం బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ్ వినోద్ కుమార్ కు చిన్న పత్రికల అక్రిడేషన్ నిలుపుదలపై బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ సెక్రటరీ బత్తుల యజ్ఞ సురేష్ ఆధ్వర్యంలో నివేదికను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా డిఆర్ఓకు మీడియా మిత్రుల సమస్యలను తెలియజేశారు. అలాగే చిన్న పత్రికలు, పెద్ద పత్రికలు అనే భేదాభిప్రాయాలు చూపకుండా, కేంద్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి ఆర్ఎన్ఐ పరిగణలోకి తీసుకొని మీడియా సంస్థలకు, జర్నలిస్టులకు అక్రిడేషన్ల కేటాయింపులలో తగు ప్రాధాన్యతను కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కొన్ని మీడియా యూనియన్లు మీడియా వ్యవస్థనే నిర్వీర్యం చేయాలన్న కుట్రలో భాగంగా, ప్రభుత్వాలతో కుమ్మక్కై అక్రిడేషన్ కమిటీలను ఏర్పాటు చేయించి, ఆ కమిటీలలో సభ్యులను వారి సభ్యులు చే ప్రతిపాదించి, ఎవరైతే ఆ యూనియన్లకు మద్దతు తెలపకుండా నిజాన్ని నిర్భయంగా రాయగలుగుతున్నారో, అలాంటి పత్రికలను చిన్న పత్రికలుగా చిత్రీకరించి మీడియా వ్యవస్థను వారి స్వాధీనంలో ఉంచేందుకు ఎన్నో సంవత్సరాలుగా కుట్ర జరుగుతుందని బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే మీడియాపై దుష్ప్రభావం చూపిస్తున్న పార్టీలకు సంబంధించిన పేపర్లకు ప్రాధాన్యతను తగ్గించి, కేంద్ర ప్రభుత్వం అనుమతితో ఆర్ఎన్ఐ వచ్చిన ప్రతి పత్రికకు అక్రిడేషన్ను మంజూరు చేయాలని బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ కోరుతుందన్నారు. అక్రిడేషన్లు మంజూరు చేసే ప్రతి సంవత్సరం ప్రతి జిల్లా ఏర్పాటు చేస్తున్న కమిటీలలో సభ్యులను ఆయా ప్రాంతీయ యూనియన్లకు ప్రాధాన్యతను కల్పించకుండా, రాష్ట్ర యూనియన్లకు ప్రాధాన్యతను కల్పించి నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సంస్థలను నిర్వీర్యం చేసే కుట్రను అడ్డుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జర్నలిస్టు సంకల్పించాల్సిందిగా బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ సమాచార సహకార్యాదర్శి బండి రెడ్డి గోపి పేర్కొన్నారు. అలాగే బాపట్ల జిల్లాలో ప్రధాన పత్రికలు కాకుండా చిన్న చిన్న పత్రికలకు గతంలో రెండు, రెండు అక్రిడేషన్ ల ను మంజూరు చేస్తే, నేడు అక్రిడేషన్ లే నిలిపివేయడం శోచనీయం అని అభిలాష న్యూస్ ఎడిటర్ జంగం దాస్




ఆరోపించారు. అదేవిధంగా ప్రతి జిల్లాలో అక్రిడేషన్ను కు వెసులుబాటు కల్పిస్తూ, రెండు లేక నాలుగు అవకాశాలు ఇస్తున్నప్పటికీ,బాపట్ల జిల్లాలో మాత్రం దానికి విరుద్ధంగా ఉండడం విచారకరమని విజ్ఞాన విలేఖరి ఎడిటర్ వరదల మహేష్ అభిప్రాయపడ్డారు. ఆర్ ఎన్ ఐ అనుమతులు ఉన్న ప్రతి పత్రికకు అక్రిడేషన్లను మంజూరు చేయాల్సినదిగా బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ ఉద్యోమిస్తుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు జోగి సువర్ణరాజు, విన్నకోట శ్రీనివాసరావు, బొగ్గవరపు శివకుమార్, శ్రీరామ్ , కాగిత స్టాలిన్ సునీల్ కుమార్, వీరేష్, చెన్నకేశవరెడ్డి, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు...

# ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి ముప్పు

**-అంబటి రాంబాబు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి
జనవరి 31: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలను నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉన్నప్పటికీ, వ్యక్తిగత దూషణలు చేయడం నేరమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం నరసరావుపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ఐదేళ్లుగా తెలుగుదేశం పార్టీ నాయకులపై వైసీపీ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తూనే ఉన్నారని అయన విమర్శించారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ విమర్శలకు హద్దులు ఉంటాయని, కానీ వ్యక్తిగతంగా దూషించడం సంస్కారహీన రాజకీయాలకు నిదర్శనమని అన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలు గత ఎన్నికల్లో స్పష్టమైన తీర్పు ఇచ్చారు. వైసీపీని కేవలం 11 సీట్లకే పరిమితం చేసి బుద్ధి చెప్పినా కూడా, కొంతమంది నేతలు తమ పద్ధతిని మార్చుకోలేదన్నారు. ప్రజల తీర్పును గౌరవించకుండా, ఇంకా అదే అహంకార ధోరణితో మాట్లాడటం దురదృష్టకరం అని డాక్టర్ అరవింద బాబు మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని, అలాంటి నాయకుడిపై అవాకులు చవాకులు మాట్లాడటం వైసీపీ నాయకుల రాజకీయ దివాళాకోరుతనాన్ని వెల్లడిస్తోందని వ్యాఖ్యానించారు. ప్రజల సమస్యలపై మాట్లాడాల్సిన వారు వ్యక్తిగత దూషణలకే పరిమితమవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన అంబటి రాంబాబు కు హెచ్చరిక చేశారు. నోరు అదుపులో పెట్టుకోవాలి. బాధ్యతాయుతంగా మాట్లాడాలి. లేకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది అని స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు.తెలుగుదేశం పార్టీ ప్రజల విశ్వాసంతో అధికారంలోకి వచ్చిందని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుంటూ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతుందని డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలిపారు. ప్రజల తీర్పును అవమానించేలా మాట్లాడే వారిని ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.



## ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభం మీడియా నిజ నిర్ధరణతో

# వాస్తవాలను మాత్రమే వెలుగులోకి తీసుకురావాలి

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్:

పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 31:

సి రాఘవాచారి మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జిల్లాలోని విలేకరులకు పునఃశ్చరణ తరగతులు శనివారం స్థానిక కమ్మ జన సేవా సమితి కళ్యాణ మండపంలో జరిగాయి. కార్యక్రమాన్ని ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ముందుగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పాత్రికేయుడు ప్రశాంత్ రాజు చిత్ర పటం వద్ద పుష్ప గుచ్చాలను ఉంచి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ రూపొందించిన డైరీలను కలెక్టర్ విడుదల చేశారు.

సమాజాన్ని మేల్కొలిపి, మంచి విషయాలను ప్రజలకు తెలియజేసే బాధ్యత పాత్రికేయులపై ఉందని కలెక్టర్ చెప్పారు. నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడం వారికే సాధ్యమన్నారు. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా నవీకరణ, వేగంతో పని చేయడం అలవర్చుకోవాలన్నారు. అకాడమీ నిర్వహించే ఈ శిక్షణ తరగతులు మంచి దృక్పథాన్ని, మీకు నూతన ఆలోచనలు నింపుతాయన్నారు. వృత్తి నైపుణ్యాలకు మెరుగులు దిద్దుతాయన్నారు. నైతిక విలువలను పాటిస్తూ ప్రజలకు మంచి సూచనలు ఇవ్వాలన్నారు. సామాజిక మాధ్యమాలతో సమాచారం క్షణాల్లో వ్యాపిస్తోందని, వేగంతో పాటు కచ్చితత్వమైన సమాచారం ప్రజలకు ఇస్తే మీపై విశ్వసనీయత పెరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో బాపట్లలో విలేఖరులకు పునశ్చరణ శిక్షణ తరగతులు నిర్వహించడం నిజంగా అభినందనీయమన్నారు. ఇలాంటివి మరిన్ని తరచూ జరగాలన్నారు. నిజనిర్ధారణ లేకుండా ప్రచరితం, ప్రసారమయ్యే వార్తలు, కథనాలు సమాజానికి నష్టం కలిగించే అవకాశం ఉందన్నారు. శిక్షణలతో మీరు నేర్చుకునే అంశాలలో అధికారిక సమాచార వనరుల వినియోగం, వృత్తి నైతికత రోజువారీ పనిలో నైపుణ్యత సాధించాలన్నారు. జర్నలిజం అంటే కేవలం వార్తలు రాయడం మాత్రమే కాదు కానీ ప్రజల విశ్వాసాన్ని సంపాదించడం అన్నారు. ఆ విశ్వాసం ఒక్కసారి పోతే తిరిగి తెచ్చుకోవడం చాలా కష్టం అని, బాధ్యతతో పనిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో వృత్తిలో నిమగ్నమై, పనిచేస్తున్న మీడియా ప్రతినిధులు మీ ప్రాణాలు, మీ కుటుంబం బాధ్యతను గమనించాలన్నారు. ఇటీవల బాపట్లకు చెందిన ఒక జర్నలిస్టు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం మనందరినీ కలచివేసిందన్నారు. ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించండి, రోడ్డుపై భద్రతా నియమాలు పాటించాలన్నారు. మీడియా ప్రతినిధులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐఏఎస్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి గడిచిన 10 ఏళ్లలో పాత్రికేయులు ఎంతో సహకారం అందించారని గుర్తు చేశారు. వారి ప్రోత్సాహం నాకు కొత్త ఉత్సాహాన్ని నింపాయన్నారు. జిల్లా అభివృద్ధిలో మీ కృషి ఉండాలని అప్పుడే జిల్లా అన్నింటిలోనూ బాగుంటుందని వివరించారు. నా తండ్రి ప్రభుత్వ ఉద్యోగంలో పనిచేశారని, ఉద్యోగ విరమణ అనంతరం రెండేళ్ల పాటు పాత్రికేయుడిగా పని చేశారని గుర్తు చేశారు.

పాత్రికేయ వృత్తిలో పరిపూర్ణలయ్యేందుకు నిరంతరం కృషి చేయాలని ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ అన్నారు. ఈ వృత్తిలో అధ్యయనం, సాధన ఎంతో అనుభవాన్ని పెంచుతుందన్నారు. భేష జాలు మాని వినమ్రతతో నిరంతరం విద్యార్థిగా నేర్చుకున్నప్పుడే మంచి పాత్రికేయునిగా సమాజంలో రాణించగలరని చెప్పారు. ప్రస్తుతం సామాజిక మాధ్యమాలు విస్తృతంగా వ్యాపించాయని, ఏ సంఘటన జరిగినా వాస్తవాలు లేకుండానే ప్రజలలో చక్కర్లు కొడుతున్నాయన్నారు. నిజ నిర్ధారణ తదుపరి వాటిని ప్రచురించడం, ప్రసారం చేయడం మీపై విశ్వసనీయతను పెంచుతుందనే విషయాలను గుర్తుంచుకోవాలన్నారు. మీ నైపుణ్యాలను వృద్ధి చేసుకోవడానికి పునఃశ్చరణ శిక్షణలు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల హక్కులను గౌరవించడం, సౌభ్రాతృత్వం కాపాడటం వృత్తిలో భాగమేనన్నారు. ప్రజలకు సేవ చేయడానికి, వారి




హక్కులు పరిరక్షించడానికే ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థానంగా నిలిచిందని ఆయన వివరించారు.

శిక్షణ తరగతులతో మీ వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు చెప్పారు. పాత్రికేయ వృత్తిలో ఉన్న వారందరికీ అక్రెడిటేషన్ కార్డులు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల మృతి చెందిన ప్రశాంత రాజు కుటుంబానికి ఉపాధి చూపాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, తాసిల్దార్ షాలీమార్, ధనరాజ,
విశాలాంధ్ర కార్యనిర్వాహక సంపాదకులు అజయ్ కుమార్, సీనియర్ పాత్రికేయులు విజయ్ కుమార్, శ్రీశైలం రమేష్, అన్నవరపు బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మొదటి తేదీకి ముందు రోజే పెన్షన్ల పండగ

**-ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా పెన్షన్ సొమ్ము రెట్టింపు-ప్రతి ఇంటికి ప్రగతి, సంక్షేమమే లక్ష్యం-రైతుల భాగస్వామ్యంతో అద్భుత రాజధాని-వైసిపి పాలన ఐదేళ్లు చీకటిమయం**

**-పోలవరంతో రాష్ట్రం సస్యశ్యామలం-జగన్ అహంకారంతో అభివృద్ధి వెనక్కి**

**-సీఎం చంద్రబాబు ముందు చూపుతో రాష్ట్ర పునర్నిర్మాణం-ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**

**-రూ.3.86 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఏలూరి శంకుస్థాపన-మూడు గ్రామాలు 8 గంటలు పాటు ఎమ్మెల్యే ఏలూరి పర్యటన**

**-కొడవలివారిపాలెం గ్రామంలో రూ 3.25 కోట్లతో అభివృద్ధి పనులు-కేశవరప్పాడులో రూ.29 ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన**

**-స్వర్ణ పాలెంలో 20 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ-13 మందికి రూ.7.95 లక్షలు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే ఏలూరి**

**రూ.5లక్షల ఎల్ వో సి అందజేత ·అడుగున ఎమ్మెల్యే ఏలూరికి ఘన స్వాగతం**

పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 31:కారంచేడు: రాష్ట్రంలో ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో రాష్ట్ర పునర్నిర్మాణానికి బలమైన పునాది వేస్తున్నారని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు. శనివారం కారంచేడు మండలంలోని కొడవలివారిపాలెం, కేశవరప్పాడు, స్వర్ణపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే ఏలూరి ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6:00 వరకు సుమారు 8 గంటల పాటు విస్తృతంగా పర్యటించి రూ.3.86 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, భూమి పూజలు నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఎమ్మెల్యేకు ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు.

**పెన్షన్లతో పేదల ఇళ్లలో పండగ వాతావరణం...**

ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రజల సంక్షేమాన్ని ప్రభుత్వం ఎప్పుడూ విస్మరించలేదని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు.మొదటి తేదీకి ముందురోజే పెన్షన్లను అందజేయడం ద్వారా పేదల ఇళ్లలో పండగ వాతావరణం నెలకొల్పిందని, గతంతో పోలిస్తే పెన్షన్ సొమ్ము రెట్టింపు కావడం పేదలకు నిజమైన భరోసాగా మారిందన్నారు.

**వైసీపీ పాలన ఐదేళ్లు చీకటి అధ్యాయం...**

గత వైసీపీ పాలన ఐదేళ్లు రాష్ట్రాన్ని అభివృద్ధి నుంచి వెనక్కి నెట్టిందని ఎమ్మెల్యే విమర్శించారు.
జగన్ అహంకారపూరిత పాలనతో వ్యవస్థలు క్షీణించాయని, అభివృద్ధి పనులు నిలిచిపోయి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు.

చంద్రబాబు ముందుచూపే రాష్ట్రానికి దిశానిర్దేశం...

సీఎం చంద్రబాబు నాయుడు ముందుచూపుతో రాష్ట్ర పునర్నిర్మాణానికి స్పష్టమైన దిశ చూపుతున్నారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. రైతుల భాగస్వామ్యంతో అద్భుత రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టుతో రాష్ట్రం సస్యశ్యామలం కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

**గ్రామాల వారీగా అభివృద్ధి పనులు...**

కొడవలివారిపాలెం గ్రామ అభివృద్ధికి కీలకంగా రూ.3.25 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూపాయలు 2.25 కోట్లతో ఆర్ అండ్ బి రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.రూ. 70 లక్షలతో మిషన్ పనులకు శంకుస్థాపన చేశారు.మరో రూ.30 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు
కేశవరప్పాడు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా రూ.29 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. అలాగే మరో 12 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.
స్వర్ణపాలెం గ్రామంలో రవాణా సౌకర్యాల మెరుగుదలకు రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ...**

ఈ సందర్భంగా 13 మంది లబ్ధిదారులకు రూ.7.95 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి అందజేశారు. పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఇంకొల్లుకు చెందిన కరణం హరిబాబు రూ.5 లక్షల శ్రీశీఏ చెక్కును ఎమ్మెల్యే ఏలూరి అందజేశారు.

**ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే ఏలూరి...**

పర్యటనంతా ఎమ్మెల్యే ఏలూరి ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు.



ప్రతి ఇంటికి ప్రగతి, ప్రతి కుటుంబానికి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మరోసారి స్పష్టం చేశారు. మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు, సీడ్ కార్పొరేషన్ అథారిటీ డైరెక్టర్ మాలంపాటి సత్య నారాయణ, ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ ఇంఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ శ్రీహరి, నూర్ భాషా కార్పొరేషన్ డైరెక్టర్ హుస్సేన్, నాయకులు సురేంద్రబాబు, పూర్ణయ్య, వాసు, దిలిప్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు




# ఆటో డ్రైవర్ నిజాయితీ

**రూ.10 లక్షలు విలువల బంగారాన్ని బాధితులకి అందించిన టూ టౌన్ పోలీసులు**

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి జనవరి 31: నరసరావుపేట పట్టణానికి చెందిన ఒక వ్యక్తి శనివారం చీమలమర్రి గ్రామంలో కార్యక్రమని కి హాజరై తిరిగి ఆటోలో నరసరావుపేట వస్తున్న క్రమంలో నరసరావుపేటకు చేరుకున్న తర్వాత ఆటో దిగే క్రమంలో ఫోన్ రావడంతో మాట్లాడుతూ చేతిలో ఉన్నటువంటి బ్యాగ్ ని ఆటోలో మర్చిపోవడం జరిగింది. బ్యాగ్ లో బంగారం ఉంది కొద్ది సమయం తర్వాత చేతిలో ఉన్నటువంటి బ్యాగ్ ని ఆటోలో మర్చిపోయానని గమనించి వెంటనే నరసరావుపేట టూ టౌన్ పోలీస్ లకు ఫిర్యాదు చేసాడు. ఫిర్యాదు స్వీకరించిన అనంతరం హుటాహుటిన తమ సిబ్బందితో కలిసి పట్టణంలో ఉన్నటువంటి ఆటోలు అన్నిటిని తనిఖీ చేసే క్రమంలో మల్లమ్మ సెంటర్ లో ఒక ఆటో డ్రైవర్ వచ్చి నిజాయితీగా ఆటోలో బ్యాగు మర్చిపోయారని గ్రహించి సీఐ కి ఇచ్చాడు. సీఐ వెళ్లి బ్యాగ్ ని తనిఖీ చేయగా అ బ్యాగులో బంగారం ఉందని టూటౌన్ సీఐ ప్రభాకర్ తెలియజేశారు. సీఐ ఆటో డ్రైవర్ ను అభినందించారు. తదుపరి పోగొట్టుకున్నటువంటి బంగారాన్ని బాధితుడికి తిరిగి 24 గంటల్లో అందజేయడం జరిగిందని అయన పేర్కొన్నారు.



# నగర పాలక సంస్థ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించిన కమిషనర్ కె. మయూర్ అశోక్..



బపెన్ పవర్, గుంటూరు, జనవరి, 31.
నగర పాలక సంస్థ ఉద్యోగుల సమస్యల పరిష్కారంతో పాటు వారి ప్రమోషన్లు ఇతర అంశాల పై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని, ఉద్యోగులు కూడా అంకిత భావంతో విధులు నిర్వహించాలని కమిషనర్ కె. మయూర్ అశోక్ అన్నారు. శనివారం దీర్ఘ కాలంగా నగర పాలక సంస్థలో బిల్ కలెక్టర్లుగ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు కమిషనర్ ఛాంబర్ నందు పదోన్నతులకు సంబంధించిన ఆర్డర్ కాపీలను అదనపు కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి ఉద్యోగులకు అందజేశారు.కార్యక్రమంలో తొలుత పదోన్నతులు పొందిన ఉద్యోగుల యొక్క విద్య మరియు ఇప్పటి వరకు వారు నిర్వహించిన విధులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు నగర పాలక సంస్థలో దీర్ఘకాలంగా బిల్ కలెక్టర్లుగా విధులు నిర్వహిస్తున్న ఆరుగురు ఉద్యోగులకు పదోన్నతులు కల్పించుట జరిగిందన్నారు. నగర పాలక సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు వారి విధుల పట్ల సమస్యలేమైనా ఉంటె, తమ దృష్టికి తేవాలని, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామన్నారు. జూనియర్ అకౌంటెంట్లుగా పదోన్నతులు పొందిన ఉగ్యోగులు విధుల యందు నిర్లక్ష్యంగా ఉండకుండా, నిబద్ధతతో పనిచేయాలని, ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలన్నారు. ప్రామోషన్ పొందిన ఉద్యోగులకు అవసరమైన ట్రైనింగ్ కూడా ఇప్పించడం జరుగుతున్నారు.
జూనియర్ అకౌంటెంట్లుగా పదోన్నతి పొందిన ఉద్యోగుల వివరాలు,

| | |
|---|---|
| మొహమ్మద్ అలీ | జూనియర్ అకౌటేంట్ |
| డి. ధనలక్ష్మి దేవి | జూనియర్ అకౌటేంట్ |
| ఏ. శ్రీనివాసరావు | జూనియర్ అకౌటేంట్ |
| కొండ రాంబాబు | జూనియర్ అకౌటేంట్ |
| ఖాసింబి | జూనియర్ అకౌటేంట్ |
| రేనావాత్ నాగ సాయి | జూనియర్ అకౌటేంట్ |




# సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందచేసిన ప్రత్తిపాటి

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 31 :
చిలకలూరిపేట : అనారోగ్య బాధితులకు ప్రభుత్వం నుంచి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి నగదు చెక్కుల్ని ప్రత్తిపాటి లబ్ధిదారులు, వారి కుటుంబసభ్యులకు అందచేశారు. శనివారం తన నివాసంలో లబ్ధిదారులతో మాట్లాడిన ప్రత్తిపాటి.. అనంతరం వారికి నగదు చెక్కులు అందించి ప్రభుత్వం తరుపున భరోసా అందించారు. మొత్తం 26 మంది లబ్ధిదారులకు రూ.16.73 లక్షల విలువైన చెక్కులను ప్రత్తిపాటి స్వయంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

## -శ్రీనిధి ద్వారా మహిళలకు రూ.78 లక్షల చెక్కుల పంపిణీ:

## -కొడవలివారిపాలెంస్వర్ణపాలెంకేశవరపాడులో ఎమ్మెల్యే ఏలూరి



కారంచేదు: పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 31
మహిళల ఆర్థిక స్వావలంబనే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు. కారంచేదు మండలంలోని కొడవలివారిపాలెం, స్వర్ణపాలెం, కేశవరపాడు గ్రామాలకు చెందిన మహిళలకు శ్రీనిధి పథకం ద్వారా మంజూరైన రూ.78 లక్షల విలువైన రుణ చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందన్నారు. చిన్న వ్యాపారాలు, ఉపాధి కార్యక్రమాలు, కుటుంబ ఆర్థిక బలోపేతానికి శ్రీనిధి పథకం ఎంతో ఉపయోగపడుతోందని తెలిపారు. గ్రామీణ మహిళల కష్టాన్ని గుర్తించి వారికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు.గత వైసీపీ పాలనలో మహిళా సంఘాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళా సంఘాలకు తిరిగి ప్రాధాన్యం దక్కుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో మహిళా సంక్షేమం, స్వయం ఉపాధికి కొత్త ఊపిరి పోస్తున్నారని ప్రశంసించారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే ఏలూరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆర్థిక సహాయం తమ కుటుంబాల అభివృద్ధికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అంబటి పై క్రిమినల్ కేసులు పెట్టాలి

## మీడియా సాక్షిగా ముఖ్యమంత్రి గారికి అంబటి క్షమాపణ చెప్పాలి



బెల్లంకొండ జనవరి 31 పెన్ పవర్
తిరుపతి లడ్డు కల్తీ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన మాతృమూర్తిని దూషించిన మాజీ మంత్రి అంబటి రాంబాబు. పై క్రిమినల్ కేసులు పెట్టాలని పెదకూరపాడు నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకుడు గడ్డి పర్తి నాగేశ్వరరావు సముద్రం ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .మాజీ సీఎం జగన్ సతీమణిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన 'కామన్ మ్యాన్ కిరణ్'పై చర్యలు తీసుకున్న కూటమి ప్రభుత్వం.అంబటి రాంబాబుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అసభ్య పదజాలంతో విమర్శలు చేసిన అంబటిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజకీయ విమర్శల్లో హద్దులు దాటుతున్న వైసీపీ నేతలు.. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే తత్వం ప్రతి ఒక్క సామాన్యుడికి ఉంటుందని. దాన్ని దృష్టిలో ఉంచుకొని మాట్లాడేసిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సమాజంలో బాధ్యతారహితంగా మాట్లాడే ప్రతి వ్యక్తికి తగిన గుణపాఠం చెప్పకపోతే. శాంతియుతను కాపడలేక పోతామని హితోపలికారు.
ఈ రాష్ట్రంలో సుపరిపాలన లేకుండా చేయడమే వైయస్సార్ పార్టీ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రాంతాల మధ్య మతాల మధ్య. గొడవలు సృష్టించి. తద్వారా కూటమి ప్రభుత్వం తీసుకునే చర్యలకు భాగంగా పార్టీ రంగు పులుము దానిని రాజకీయంగా చేయాలని వైసిపి చూస్తుందని ఆరోపించారు. గ్రామాలలోకి ప్రజల్లోకి వెళ్లాలంటే వైసిపి నాయకులకు. ఏదో ఒక కారణం కావాలని అలాంటి కారణాలు ఏమీ లేకపోవడంతో ఇలాంటి దుష్ప్రచారాలకు తెరలేపుతున్నారని తెలిపారు. ఏది ఏమైనప్పటికీ అంబటి రాంబాబు బేసిరత్తుగా మీడియా ముందుకు వచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి కుటుంబుకులపై చేసిన పదాలను వెనక్కి తీసుకొని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# రైతాంగ సమావేశాలపై దేశవ్యాప్త పోరు

**ఎ.ఐ .కె. ఎస్.జాతీయ కౌన్సిల్ తీర్మానం..అశోక్ ధావలే...**

బపెన్ పవర్, గుంటూరు, జనవరి, 31.
దేశవ్యాప్తంగా రైతాంగ సమస్యలపై వివిధ సంఘాలతో కలసి ఉద్యమ కార్యాచరణకు సిద్ధమవుతున్నట్లు అఖిల భారత కిసాన్ సభ అధ్యక్షులు అశోక్ దావలె తెలిపారు. అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలలో గత మూడు రోజులుగా గుంటూరులో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా కౌన్సిల్ సమావేశం వివరాలను కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి విజుకృష్ణన్ తో కలిసి అశోక్ దావలే మీడియా వివరించారు. ఎన్డీఏ ప్రభుత్వ విధానాల వల్ల దేశంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుబోతుందని తెలిపారు. ఈ విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా వివిధ దశల్లో పోరాటాలు చేసేందుకు ఏఐకేఎస్ బృహత్తర కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు.
ఇందులో భాగంగా తొలుత గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు తమ సంఘాన్ని ప్రతిష్టపరచుకునేలా వ్యవహరచన చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే తమ సంఘంలో కోటి 53 లక్షల మంది రైతులు , కౌలు రైతులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. వీరితోపాటు వ్యవసాయ కార్మికులు, వివిధ రంగాలకు చెందిన కార్మికులను కూడా కలుపుకొని ఎన్.డి.ఏ. ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై పోరాటం కొనసాగుతుందన్నారు. ఫిబ్రవరి 12వ తేదీన కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు రైతులు, వ్యవసాయ కార్మికులు సంపూర్ణ మద్దతిస్తున్నట్లు తెలిపారు. కొన్ని దశాబ్దాలుగా అమల్లో ఉన్నటు వంటి కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లు గా మార్పు చేయడాన్ని దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. ఎ ఐ. కె. ఎస్.
ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ మాట్లాడుతూ
నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో వివరాలు ప్రకారం గత 11 ఏళ్ల కాలంలో 5 లక్షల మంది రైతులు వలస కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు. అయితే వీరిలో మహిళలు, ఆదివాసీలు,
దళితుల పేర్లు లేవన్నారు. యునైటెడ్ నేషన్స్ వారి గణాంకాల ప్రకారం దేశంలో లక్షల మంది ఆత్మహత్యలు జరుగుతున్నాయని తెలిపారు. దేశంలో మహిళా రైతుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. గత 12 ఏళ్ల కాలంలో రైతులకు ఎటువంటి రుణమాఫీ చేయలేదని కానీ కార్పొరేట్ దిగ్గజాలకు మాత్రం భారీగా రుణమాఫీలు జరిగాయన్నారు. దేశంలో కార్పొరేట్ లూటీని ఆపాలన్నారు. 2020లో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకున్నప్పుడు నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలు ఇప్పటివరకు అమలు కాలేదు అన్నారు. ఈ చట్టాలను దొడ్డిదోవన మరోసారి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. విద్యుత్ సంస్కరణల చట్టం మరోసారి తీసుకువచ్చేందుకు ప్రయత్నం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా స్మార్ట్ మీటర్లను బలవంతంగా ప్రజలపై రుద్దేందుకు రాష్ట్రాలపై ఒత్తిడి పెంచారన్నారు. గిరిజనులు దళితులకు సాధారణ విద్యుత్ వినియోగాన్ని కూడా స్మార్ట్ మీటర్ల వల్ల 50 వేల నుంచి లక్ష రూపాయలు వరకు బిల్లులు వస్తున్నాయన్నారు. ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల వల్ల ప్రజలకు తాగునీరు కూడా దొరికే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికే రైతులకు గిట్టుబాటు ధరలు లేక అల్లాడుతున్నారని విద్యుత్ సంస్కరణ బిల్లు పార్లమెంటులో ఆమోదిస్తే
వ్యవసాయానికి విద్యుత్ సబ్సిడీలన్నీ తొలగిపోతాయన్నారు. ఇప్పటికే ఈ అంశాలపై వివిధ




రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున పోరాటాలు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం రాజస్థాన్ లో కూడా పోరాటాలు కొనసాగుతున్న అన్నారు. బలవంతపు భూసేకరణ పై తెలంగాణ కర్ణాటక
రాష్ట్రాలలో రైతు సంఘాలు ఉద్యమిస్తు న్నాయన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం పేర్లు మార్చి రాష్ట్రాలపై భారం అవుతుందన్నారు. రాష్ట్రంలో రాజధాని నిర్మాణానికి ఔటర్ రింగ్ రోడ్డు పేరుతో భారీగా భూసేకరణకు సన్నాహాలు జరుగుతున్నాయని 143 మీటర్ల వెడల్పు విస్తీర్ణంలో ఔటర్ రింగ్ రోడ్డు అవసరమా అని ప్రశ్నించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత భారీ ఔటర్ రింగ్ రోడ్డు లేదన్నారు. మీడియా సమావేశంలో రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు వి. కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి, ఏఐకేఎస్ జాతీయ కార్యదర్శి టి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబటి రాంబాబు వ్యాఖ్యలకు నిరసనగా


# చిలకలూరిపేట కూటమి శ్రేణుల ఆందోళన




చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 31 :
చిలకలూరిపేట: నియోజకవర్గ కూటమి శ్రేణులు భారీ సంఖ్యలో నర్సరావుపేట రోడ్‌లోని ఎన్ ఆర్ టి సెంటర్ వద్ద సమీకృతమై, అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా దిష్టి బొమ్మను చెప్పులతో కొట్టి దగ్ధం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఇలాంటి బాధ్యతారహిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈ ఘటనకు సంబంధించి చిలకలూరిపేట పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమం చిలకలూరిపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్ , ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీలు, కౌన్సిలర్లు, మహిళ నాయకురాలు, వివిధ హోదాల్లో గల కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా స్వర్గీయ సోమేపల్లి సాంబయ్య ఆశయాలు - ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 31 :
చిలకలూరిపేట : రైతుబంధు, ఎత్తిపోతల పథకాల సృష్టికర్త, మాజీ శాసనసభ్యుడు స్వర్గీయ సోమేపల్లి సాంబయ్య 26వ వర్ధంతి వేడుకలు చిలకలూరిపేట నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. సోమేపల్లి సాంబయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంతో పాటు పలు గ్రామాల్లో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పాల్గొని సాంబయ్య సేవలను స్మరించారు.ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ, సాంబయ్య మరణించి 26 ఏళు గడిచినా ప్రజలు ఇప్పటికీ ఆయనను స్మరించుకోవడం ఆయన వేసిన బలమైన పునాదుల ఫలితమని తెలిపారు.1978లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి ప్రతి గ్రామంలో పేద, బలహీన, మైనారిటీ వర్గాలకు నివేశన స్థలాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేశారని పేర్కొన్నారు. పత్తి, పొగాకు రైతుల సమస్యలపై చిలకలూరిపేట నుంచి ఢిల్లీ వరకు పోరాడిన నాయకుడిగా నిలిచారని కొనియాడారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండేందుకు నియోజకవర్గంలో కార్యాలయాన్ని ఏర్పాటు చేసి కొత్త రాజకీయ విధానానికి నాంది పలికారని వివరించారు.సాంబయ్య కుమారులు వెంకటసుబ్బయ్య, వాసు ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని నేతలు అభినందించారు. మురికిపూడి గ్రామానికి చెందిన దివ్యాంగుడు ఏలగాల నాగేశ్వరరావుకు మర్రి రాజశేఖర్ చేతుల మీదుగా మూడు చక్రాల బండిని అందజేశారు.కార్యక్రమంలో పలువురు నేతలు మాట్లాడుతూ సాంబయ్యతో తమ అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. గేరా లింకన్ మాట్లాడుతూ మర్రి రాజశేఖర్‌ను చూస్తుంటే సాంబయ్యను చూసినట్లే ఉందని, ఆయన అడుగుజాడల్లోనే సేవలందిస్తున్నారని అన్నారు. సుభాని, నిడమానూరి హనుమంతరావు మాట్లాడుతూ ప్రజల కోసం జీవించిన నాయకుడు సాంబయ్య అని పేర్కొన్నారు. బైరా వెంకట కోటి, సాతులూరి కోటి నియోజకవర్గ అభివృద్ధిలో సాంబయ్య ముద్ర చెరగనిదని తెలిపారు.ప్రత్యేక ఆకర్షణగా రాజకీయ ఐక్యత కనిపించింది. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీ మరియు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని నివాళులర్పించారు. నాయుడు రమేష్, వలేటి హిమంతరావు, అచ్చుకోల మురళి, గోవింద్ శంకర్ శ్రీనివాస్, బేతంచెర్ల రామకోటేశ్వరావు, షేక్ సలాం, కోట వేణు తదితరులు, పెద్ద సంఖ్యలో అభిమానులు హాజరయ్యారు.





# రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే ప్రాణ రక్షణ..





## -ఎమ్మెల్యే గళ్ళా మాధవి..

బపెన్ పవర్, గుంటూరు, జనవరి, 31.
గుంటూరు కలెక్టరేట్ కార్యాలయం శంకరణ్ హాల్‌లో ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ...రోడ్డు భద్రత ప్రజల జీవితాలతో నేరుగా ముడిపడిన అత్యంత ముఖ్యమైన అంశమని తెలిపారు. రహదారి నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, కేవలం జరిమానాల భయంతో కాకుండా మన ప్రాణాల రక్షణ కోసమే హెల్మెట్, సీట్ బెల్ట్ వంటి నియమాలను పాటించాలని సూచించారు.
పిల్లలకు పాఠశాల దశ నుంచే రహదారి సంకేతాలపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ పొందడం కోసం మాత్రమే నియమాలు నేర్చుకోవడం కాకుండా, రోజువారీ జీవితంలో వాటిని అనుసరించడమే అసలైన అవగాహన అని స్పష్టం చేశారు.
భారతదేశంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్న విషయాన్ని గుర్తుచేస్తూ, దీనికి ప్రధాన కారణం నియమాలను నిర్లక్ష్యం చేయడమేనని అన్నారు. ఇతర దేశాలు అభివృద్ధిలో ముందంజలో ఉండటానికి అక్కడ ప్రజలు నియమాలను క్రమశిక్షణతో పాటించడమే ప్రధాన కారణమని వివరించారు.
రవాణా శాఖ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు కఠినంగా వ్యవహరిస్తేనే యువతలో మార్పు వస్తుందని, జరిమానా విధానం భయంకోసం కాకుండా బాధ్యత పెంచేందుకు ఉపయోగపడాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు. పశ్చిమ నియోజకవర్గంలో రేసింగ్ కారణంగా జరిగిన ప్రమాదాలను అరికట్టేందుకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని, ప్రజలు బాధ్యతగా వ్యవహరిస్తే ఇలాంటి చర్యలు అవసరం ఉండవని తెలిపారు.
ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, ఫ్రీ లెఫ్ట్ మలుపు ప్రాంతాలను అడ్డుకోవద్దని, ట్రాఫిక్ రద్దీకి కారణం కాకూడదని విజ్ఞప్తి చేశారు.
ఈ విషయంలో ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు.
కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందిస్తూ, మహిళలు ధైర్యంగా వాహనాలు నడపాలని, ఎలాంటి అయోమయానికి లోనుకాకుండా నియమాలను పాటిస్తూ ముందుకెళ్లాలని ప్రోత్సహించారు.
విద్యార్థులు మరియు యువత రహదారి భద్రతపై పూర్తి అవగాహనతో ఉండాలని, బాధ్యతతో ప్రవర్తించి సురక్షిత సమాజ నిర్మాణానికి తోడ్పడాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.

## ఆస్ట్రేలియన్ ఓపెన్ మహిళల విజేత రైబాకినా..

# ఫైనల్లో సబలెంకాపై థ్రిల్లింగ్ విక్టరీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియన్ ఓపెన్ టెన్నిస్ మహిళల విజేతగా ఎలెనా రైబాకినా నిలిచింది. మెల్‌బోర్న్‌లో శనివారం (జనవరి 31) జరిగిన మ్యాచ్ లో ప్రపంచ నంబర్ వన్ అరీనా సబలెంకాను ఓడించి టైటిల్ తమ ఖాతాలో వేసుకుంది. హోరాహోరీగా సాగిన ఫైనల్లో రైబాకినా 6-4, 4-6, 6-4 తేడాతో ఓడించి తొలి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. మూడేళ్ల క్రితం 2023లో జరిగిన ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్లో సబలెంకా చేతిలో ఓడిపోయిన రైబాకినా తాజా విజయంతో ప్రతీకారం తీర్చుకుంది. రైబాకినాకు ఇదే తొలి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ కావడం విశేషం. 2023 ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్లో రైబాకిన తొలి సెట్ గెలిచి ఆ తర్వాత వరుసగా రెండు సెట్లలో సబలెంకా చేతిలో ఓడిపోయింది. 2026 ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్లో కూడా అదే సీన్ రిపీట్ అయ్యేలా కనిపించింది. తొలి సెట్ ను రైబాకిన చాలా కూల్ గా 6-4తో గెలుచుకుంది. అయితే రెండో సెట్ లో మాత్రం సబలెంకా ధాటికి వెనకబడి పోయింది. ఈ నెంబర్ వన్ సీడ్ హార్డ్ హిట్టింగ్ దెబ్బకు రైబాకిన వద్ద సమాధానం లేకుండా పోయింది. కీలకమైన సమయంలో సర్వీస్ కోల్పోయి సెట్ ను 3-6 తేడాతో చేజార్చుకుంది. నిర్ణయాత్మక మూడో సెట్ ప్రారంభంలో అంతా సబలెంకా హవా కొనసాగింది. తన సర్వీస్ ను నిలుపుకోవడంతో పాటు రెండో గేమ్ లో రైబాకిన సర్వీస్ ను బ్రేక్ చేసి 2-0 ఆధిక్యంలో నిలిచింది. ఆ తర్వాత తన సర్వీస్ నిలుపుకొని 3-0 ఆధిక్యంలోకి వెళ్ళింది. ఈ సమయంలో సబలెంకా విజయం ఖాయమని చాలామంది భావించారు. అయితే ఇక్కడ నుంచి రైబాకిన షో స్టార్ట్ అయింది. తన సర్వీస్ ను నిలుపుకొని తొలి గేమ్ గెలిచిన ఈ కజకిస్తాన్ ప్లేయర్ ఆ తర్వాత టాప్ లెవల్ ఆట తీరుతో చెలరేగిపోయింది. వరుసగా ఐదు గేమ్ లు గెలిచి 5-3 ఆధిక్యంలోకి వెళ్ళింది. తన సర్వీస్ ను జాగ్రత్తగా నిలుపుకొని మ్యాచ్ తో పాటు టైటిల్ కూడా గెలుచుకుంది.

# వరల్డ్ కప్ సెమీస్‌లో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, ఆఫ్ఘనిస్తాన్.. టీమిండియా పరిస్థితి ఏంటి..?




**హైదరాబాద్ పెన్ పవర్:** అండర్-19 వరల్డ్ కప్ లో భాగాంగా ఇప్పటికే మూడు జట్లు సెమీ ఫైనల్ కు అర్హత సాధించాయి. గ్రూప్ లో ఆస్ట్రేలియా, ఆఫ్ఘనిస్తాన్ తో పాటు గ్రూప్-బి లో ఇంగ్లాండ్ ఇప్పటికే సెమీస్ కు చేరుకున్నాయి. గ్రూప్ ఏ లో ఆస్ట్రేలియా ఆడిన నాలుగు మ్యాచ్ ల్లో విజయం సాధించింది. మరోవైపు ఆఫ్ఘనిస్తాన్ ఆడిన నాలుగు మ్యాచ్ ల్లో మూడు విజయాలతో సెమీస్ బెర్త్ కన్ఫర్మ్ చేసుకుంది. మరోవైపు గ్రూప్ బి లో ఇంగ్లాండ్ ఆడిన నాలుగు మ్యాచ్ ల్లో గెలిచి సెమీస్ కు చేరుకుంది. గ్రూప్ బి లో ఇండియా లేదాపాకిస్థాన్ జట్లలో ఒక జట్టే సెమీస్ కు చేరే అవకాశం ఉంది. అండర్-19 వరల్డ్ కప్ సూపర్ సిక్స్ లో భాగంగా ఇండియా ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచ్ ల్లో విజయం సాధించింది. మరోవైపు పాకిస్థాన్ ఆడిన మూడు మ్యాచ్ ల్లో రెండు గెలిచింది. రెండు జట్లు ఆదివారం (ఫిబ్రవరి 1) బులవాయోలోని క్వీన్ స్పోర్ట్స్ క్లబ్‌లో మ్యాచ్ ఆడాల్సి ఉంది. సెమీస్ కు చేరాలంటే ఈ రెండు జట్లకు చివరి మ్యాచ్ చాలా కీలకం. ఇండియా గెలిస్తే నేరుగా సెమీ-ఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. ఒకవేళ టీమిండియా ఓడిపోయినా సెమీస్ కు వెళ్లే అవకాశం ఉంటుంది. అయితే భారీగా ఓడిపోకుండా చూసుకోవాలి. ఓవరాల్ గా ఈ మ్యాచ్ లో ఇండియాకు ఎక్కువగా అవకాశాలు ఉన్నాయి. సెమీ ఫైనల్లో పాకిస్థాన్ ను ఇంటికి పంపే సువర్ణావకాశం టీమిండియాకు ముందు ఉంది. ఇటీవలే జరిగిన ఆసియా కప్ ఫైనల్లో ఇండియాను పాకిస్థాన్ ఓడించింది. ఆ పరాజయానికి ప్రతీకారం తీసుకునే అవకాశం టీమిండియాకు ఇప్పుడు వచ్చింది.ఇప్పటివరకు టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా వస్తున్న భారత జట్టు స్థాయికి తగ్గట్టుగా ఆడితే పాకిస్థాన్ పై గెలవడం అంత కష్టం కాదు. వైభవ్ సూర్యవంశీ, విహాన్ మల్హోత్రా, ఆయుష్ మాత్రే, అభిజ్ఞాన్ కుందు చెలరేగాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. పాకిస్థాన్ లాంటి జట్టును ఇంటికి పంపించి సెమీస్ కు చేరుకుంటే అంతకంటే కిక్ ఏం ఉంటుంది అని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

# టీ20 ప్రపంచకప్‌కు ముందు ఆస్ట్రేలియాకు బిగ్ షాక్... స్టార్ పేసర్ ఔట్!

**గాయం కారణంగా టీ20 ప్రపంచకప్‌కు దూరమైన ప్యాట్ కమిన్స్**

**తుది జట్టులో కమిన్స్ స్థానంలో బెన్ డ్వార్షుయిస్‌కు చోటు**

**గాయం నుంచి కోలుకుని తిరిగి జట్టులోకి వచ్చిన జోష్ హేజిల్‌వుడ్**

**మిచెల్ మార్ష్ కెప్టెన్సీలో బరిలోకి దిగనున్న ఆస్ట్రేలియా**




**హైదరాబాద్ పెన్ పవర్:** ఫిబ్రవరి 7న ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్‌కు ముందు ఆస్ట్రేలియా జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జట్టు స్టార్ పేస్ బౌలర్, కీలక ఆటగాడు ప్యాట్ కమిన్స్ గాయం కారణంగా మెగా టోర్నీకి పూర్తిగా దూరమయ్యాడు. ఈ మేరకు ప్రావిజనల్ జట్టులో రెండు మార్పులు చేసి, 15 మందితో కూడిన తుది జట్టును క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) ఇవాళ ప్రకటించింది. గతేడాది జూలైలో వెన్ను గాయానికి గురైన కమిన్స్, ఇప్పటికీ పూర్తిగా కోలుకోలేదు. దీంతో అతడిని టోర్నీ నుంచి తప్పించాలని సీఏ నిర్ణయించింది. కమిన్స్ స్థానంలో మరో పేసర్ బెన్ డ్వార్షుయిస్‌ను జట్టులోకి తీసుకున్నారు. అదే సమయంలో టాప్ ఆర్డర్ బ్యాటర్ మ్యాథ్యూ షార్ట్‌ను కూడా తుది జట్టు నుంచి తొలగించారు.అయితే, గాయాల కారణంగా యాషెస్ సిరీస్‌కు దూరమైన మరో ప్రధాన పేసర్ జోష్ హాజిల్‌వుడ్ పూర్తి ఫిట్‌నెస్ సాధించి జట్టులోకి తిరిగి రావడం ఆసీస్‌కు ఊరటనిచ్చే అంశం. పాకిస్థాన్ పర్యటనకు దూరమైన టిమ్ డేవిడ్ కూడా తుది జట్టులో చోటు దక్కించుకున్నాడు. ఈ జట్టుకు మిచెల్ మార్ష్ సారథ్యం వహించనున్నాడు. హేజిల్‌వుడ్, నాథన్ ఎల్లిస్, జేవియర్ బార్ట్‌లెట్‌లతో పేస్ విభాగం బలంగానే ఉంది. శ్రీలంక, భారత్‌లో జరగనున్న ఈ టోర్నీలో స్పిన్‌కు ప్రాధాన్యం ఇస్తూ ఆడమ్ జంపా, మాథ్యూ కునెమన్‌లను జట్టులో చేర్చారు. ఆస్ట్రేలియా గ్రూప్-బీలో ఉండగా, ఫిబ్రవరి 11న కొలంబోలో ఐర్లాండ్‌తో తమ తొలి మ్యాచ్ ఆడనుంది.



నైరా బెనర్జీ యొక్క అద్భుతమైన రెడ్ చీర త్రోబ్యాక్

# #బార్డర్ 2.. 'దురంధర్'ని టచ్ చేయడం అసాధ్యం



బాలీవుడ్ మీడియా ఒక్కోసారి ఊదరగొట్టేస్తుంటుంది. ముఖ్యంగా ఉత్తరాది బాక్సాఫీస్ వద్ద సౌత్ సినిమా డామినేషన్ ని హిందీ మీడియా తట్టుకోలేకపోతోంది. పర్యవసానంగా బాలీవుడ్ రైజింగ్ ని చూడాలని కసిగా వేచి చూస్తోంది. కరోనా క్రైసిస్ తర్వాత ఉత్తరాదిన దక్షిణాది సినిమా హవా కొనసాగడం... హిందీ పరిశ్రమ డిజాస్టర్లతో నీరసపడిపోవడంతో ఇంతకాలం వేచి చూసింది. షారూఖ్ పఠాన్- జవాన్ కొంతవరకూ ఊరట. స్త్రీ 2, చావా లాంటి సినిమాలు ఆదుకున్నాయి. ఇప్పుడు రణ్ వీర్ సింగ్ -దురంధర్- హిందీ పరిశ్రమ గౌరవాన్ని కాపాడింది. -దురంధర్- చిత్రం 50రోజుల్లో 800కోట్ల నెట్... వసూళ్లను సాధించడం నిజంగా ఒక రికార్డ్. అయితే దురంధర్ వసూళ్ల విషయంలో కొన్ని హిందీ మీడియాలు చాలా హైప్ క్రేయేట్ చేయడానికి ప్రయత్నించాయన్నది వాస్తవం. ఒరిజినల్ లెక్కలకు మీడియా చూపించిన లెక్కలకు కచ్చితంగా తేడా ఉంది. అయినా దురంధర్ క్లీన్ బ్లాక్ బస్టర్ గా రికార్డులకెక్కిందనడంలో సందేహం లేదు.అయితే ఇప్పుడు సన్నీడియోల్ లాంటి సీనియర్ హీరో నటించిన బార్డర్ 2 చిత్రం విషయంలోను బాలీవుడ్ మీడియా అత్యుత్సాహం చూస్తుంటే ఇది చాలా కామెడీగా అనిపిస్తోంది. బార్డర్ 2 చిత్రం 6 రోజుల్లో 213 కోట్ల నెట్ వసూలు చేసింది. అయితే బార్డర్ 2 దురంధర్ రికార్డులను కొట్టేస్తుంది! అంటూ ఒక సెక్షన్ మీడియా ప్రచారం చేస్తోంది. నిజానికి బార్డర్ 2 కి అంత సీన్ లేదని కొందరు క్రిటిక్స్ విశ్లేషించారు.బార్డర్ 2 చిత్రం 50 రోజులు ఆడినా 800కోట్లు తేవడం కష్టం.. ఇప్పటికి బాగా ఆడుతున్నా కానీ, దురంధర్ రన్ వేరే.. దురంధర్ చిత్రానికి సంక్రాంతి సెలవులు బాగా కలిసొచ్చాయి... సౌత్ లో కూడా బాగా ఆడింది.. ఆ పరిస్థితి సన్నీడియోల్ బార్డర్2 చిత్రానికి లేదు. దురంధర్ ఒరిజినల్ కథతో.. బయోపిక్ కేటగిరీలో వచ్చిన సినిమా కాబట్టి అన్ స్టాపబుల్ గా దూసుకెళ్లింది.. కానీ బార్డర్ 2 సీక్వెల్ సినిమా... ఇప్పటికే చూసేసిన ఎమోషన్స్ రొటీన్ వార్ డ్రామా కాబట్టి దీనికి అంత సీన్ లేదని విశ్లేషిస్తున్నారు. నిజానికి బార్డర్ 2 చిత్రానికి పండగ సెలవులు ఏవీ కలిసి రాలేదు. కేవలం వీకెండ్స్ పై మాత్రమే ఆధారపడి ఫుల్ రన్ ని సాగించాల్సి ఉంటుంది. అందువల్ల దురంధర్ రేంజులో వసూలు చేయడం సాధ్యపడదు. అలాగే బార్డర్ 2 కి రెండో వారంలో అసలైన టెస్ట్ మొదలవుతుంది. ఇంకా నాలుగైదు వారాలు భారీగా వసూలు చేయాల్సి ఉంటుంది. కానీ ఈ దేశభక్తి సినిమా దురంధర్ స్థాయికి వెళుతుందని ట్రేడ్ భావించడం లేదు. అయితే బార్డర్ 2 సన్నీడియోల్ కెరీర్ బెస్ట్ హిట్ చిత్రాలలో ఒకటిగా నిలుస్తుందనడంలో సందేహం లేదు. ఈ చిత్రంలో నటించిన వరుణ్ ధావన్, అహాన్ శెట్టి లాంటి యువహీరోలకు ఒక మంచి హిట్టు దక్కినట్టయిం ది. ఇకపై యంగ్ హీరో లు సోలో హిట్లతో నిరూపించాల్సి ఉంటుంది.



షామా సికిందర్ అద్భుతంగా కనిపిస్తున్నాడు!

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com